
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 146 | ది.10-9-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 146 | Date : 10-9-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# కేంద్ర కేబినెట్ లోకి డీఎంకే..?

● పలువురికీ ఉద్వాసన ● ఏపీ..తెలంగాణ నుంచి ఇన్..ఔట్..!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** కేంద్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఢిల్లీలో సీజేపీ నిరసనల తర- ంవాత కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం తో పాటుగా మోదీ 4.0 లక్ష్యంగా కొత్త నిర్ణయాలు జరుగుతున్నాయి. కొత్త మిత్రుల కోసం కీలక మంత్రాంగం సాగుతోంది. వారికి కేబినెట్ లో అవకాశం కల్పిస్తూ భారీ స్థాయిలో ప్రక్షాళనకు తుది కసరత్తు జరుగుతోంది. ఏపీ- తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ లో మార్పులు జరగటం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాని మోదీ టీం రాజకీయంగా కీలక నిర్ణయాలకు సమాయత్తం అవుతోంది. త్వరలో జరిగే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దిశగా కసరత్తు చేస్తోంది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్లు- డీలిమిటేషన్ బిల్లుల ఆమోదం కోసం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. ఈ నెల మూడో వారంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని, ఆ తర్వాత కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణకు దాదాపు నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు బిల్లుల ఆమోదం పైన మంత్రాంగం వేళ కొత్త పార్టీలు మిత్రులుగా మారటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నెల 12-13వ తేదీల్లో బ్రిక్స్ సమావేశాలు ముగిసిన తర్వాత పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపైన అధికారిక ప్రకటన చేయనున్నారు. మంత్రుల పని తీరును ప్రధాని సమీక్షిస్తున్నారు. సగానికి పైగా మంత్రులకు ఉద్వాసన చెప్పాలని ఆయన భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కాగా, మంత్రివర్గంలో పన్నెండు ఖాళీలు కూడా ఉన్నాయి. దీంతో మంత్రివర్గాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పలువురు కొత్త



వారికి ప్రధాని మోదీ అవకాశం కల్పించనున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. త్వరలో కీలకమైన ఉత్తరప్రదేశ్‌తోపాటు పంజాబ్ తదితర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఎన్డీఏలో కొత్తగా చేరిన పార్టీలు, ప్రస్తుతం పలు శాఖలు నిర్వహిస్తున్న మంత్రులపై ఉన్న పనిభారం తదితర అంశాలను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రధాని నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. మరోవైపు, 37 మంది ఎంపీలున్న డీఎంకే, ఆరుగురు ఎంపీలున్న ఎన్సీపీ(పవార్) కూడా ఎన్డీఏలో చేరి, కేంద్ర మంత్రివర్గంలో పదవులు తీసుకునే ఛాన్స్ ఉందని బీజేపీ నేతల సమాచారం. ఈ రెండు పార్టీలు మంత్రివర్గంలో అత్యంత కీలకమైన శాఖలు కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ వ్యవహారంలో డీఎంకే నుంచి ఎలాంటి స్పష్టత రావటం లేదు.

**ఎన్డీఏలోకి కొత్త పార్టీలు.. పదవుల్లో ప్రాధాన్యత..** పంజాబ్‌లో రాఘవ్ చడ్డా నేతృత్వంలో ఎన్డీఏ గూటికి చేరిన ఆమ్‌ఆద్మీపార్టీ ఎంపీలలో కొందరికి, శిరోమణి అకాలీదళ్ మంత్రివర్గంలో ప్రాధాన్యత దక్కనుంది. కాగా.. ఏపీ నుంచి ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో బీజేపీ నుంచి ఒకరు.. టీడీపీ నుంచి ఇద్దరు కొనసాగుతున్నారు. టీడీపీ- జనసేన నుంచి ఒకరికి కొత్తగా అవకాశం దక్కనుంది. టీడీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రామ్మోహన్ తో పాటుగా పెమ్మసాని శాఖలు మారటం ఖాయమని తెలుస్తోంది. తెలంగాణ నుంచి ప్రస్తుతం కిషన్ రెడ్డి, బండి సంజయ్ మంత్రులుగా ఉన్నారు. వీరిని శాఖలు మార్పు చేసి కొనసాగిస్తూనే... కొత్తగా డీకే అరుణ - అదిలాబాద్ ఎంపీ నగేష్ లో ఒకరికి ఛాన్స్ ఖాయం గా చెబుతున్నారు. దీంతో.. ఈ నెలాఖరు లోగా కేబినెట్ విస్తరణ ఖాయంగా చెబుతున్న వేళ.. ఎవరికి అవకాశం దక్కుతుందనేది రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే

- సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనే మూల మంత్రాలు
- గత పాలకుల పాపాల్ని కడిగి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు
- రీసర్వే 2.0 తో రాష్ట్రంలో భూ వివాదాలన్నీ పరిష్కారం
- పి.గన్నవరం 'మీ భూమి- మీహక్కు' గ్రామ సభలో ముఖ్యమంత్రి





**పి.గన్నవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే ఉంటున్నానని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయటమే అసలైన సుపరిపాలన అని దానికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన మీ భూమి- మీహక్కు గ్రామసభలో సీఎం పాల్గొని సీఎం ప్రసంగించారు. ప్రతి నెలలోనూ వీలైనన్ని సార్లు ప్రజల మధ్యకు వచ్చి బాగోగులు తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతినెలా మొదటి తేదీనే పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కింద నాలుగో శనివారం హాజరవుతున్నట్టు సీఎం వివరించారు. పీ4తో సామాజిక బాధ్యత కింద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి చేస్తేనే సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**భూమికి భద్రత ఇచ్చేలా..** ప్రతీ నెలా 9 తేదీనే మీ భూమి- మీ హక్కు కార్యక్రమానికి హాజరై రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. భూమిపై రైతులు, యజమానులకు హక్కులు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పాలకులు రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసేశామని తెలిపారు. గత పాలకులు రీసర్వే పేరుతో అనేక ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని.. పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూములపై కూడా తమ ఫోటోలు వేసుకున్నారని అన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదన్నారు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే పటిష్టంగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ , బ్లాక్ చెయిన్ టెక్నాలజీ లాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని అన్నారు.

**రెవెన్యూ సంస్కరణలు..** భూమికి భద్రత ఇవ్వటమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ 8234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 36 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చినట్టు సీఎం వివరించారు. వచ్చే మార్చి నాటికి 8,582 గ్రామాల్లో 56 లక్షల పాస్ పుస్తకాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# కార్మికనేత పల్లా సూర్యారావు ఆదర్శప్రాయుడు

● సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య





**విజయవాడ పశ్చిమ ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్మిక నేత పల్లా సూర్యారావు ఆదర్శప్రాయుడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కొనియాడారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం పల్లా సూర్యారావు సంతాప సభ విజయవాడలోని మాడపాటి సోషల్ క్లబ్ లో నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి ఈశ్వరయ్య సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన ఉద్యమాల్లో చురుకుగా పని చేస్తూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన సూర్యారావుతో ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు.సమాజ మార్పు తుపాకీ గొట్టంతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి ప్రజా ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తాయని కమ్యూనిస్టు పార్టీలో చేరారని అన్నారు. తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకుని విజయవాడ లో ఉద్యమాలు చేపట్టారని తెలిపారు.యువజన నాయకుడిగా, భవన నిర్మాణ కార్మికుల నాయకుడిగా, పార్టీ నగర కార్యదర్శి గా విశేషమైన సేవలందించి, అనేకమందిని పార్టీ సిద్ధాంతాల వైపు నడిపించి పార్టీ బలోపేతానికి పెద్ద ఎత్తున కృషి చేశారని చెప్పారు. తనకున్న లేకున్నా ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకుని భరోసా కల్పించేవారని తెలిపారు. చివరి శ్వాస వరకు పీడిత, కార్మిక వర్గాల ప్రజలకు అండగా ఉంటూ, ఆయన కుటుంబ సభ్యులందరిని పార్టీ కోసం పనిచేసే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసిప్పుడే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపు ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జల్లి విల్సన్ మాట్లాడుతూ నగర పార్టీ బలోపేతానికి పెద్ద ఎత్తున సూర్యారావు కృషి మరువలేనిదన్నారు. కార్పొరేటర్ గా విజయం సాధించి నగరాభివృద్ధికి, కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పించడంలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజా మాట్లాడుతూ పార్టీ ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ కలిసి పనిచేశామని తెలిపారు. తమ్మిన పోతురాజు అనుంగా శిష్యుడిగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టిన ఘనత సూర్యారావుకు దక్కుతుందన్నారు. ఇలాంటి ఎంతోమంది నాయకులు కృషి ఫలితమే నాడు విజయవాడ కార్పోరేషన్ ను కైవసం చేసుకుని ప్రజలకు మెరుగైన పాలన అందించామని తెలిపారు. అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పూర్వ వైభవానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పెనుమత్స దుర్గా భవాని, దోనేపూడి శంకర్, ప్రొఫెసర్ నరసింహారావు, సీపీయం నాయకులు సీహెచ్ బాబురావు, వైసీపీ నాయకులు గౌతంరెడ్డి, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, తదితరులు కామ్రేడ్ సూర్యారావు తో వారికి ఉన్న అనుబంధాన్ని, ఉద్యమ సహచర్యాన్ని గుర్తుకు చేసుకున్నారు.ఈ సంతాప సభ ద్వారా పలు ముఠా,భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు, తొలుత నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు,నగర ఏఐటీయూసీ కార్యదర్శి మూలి సాంబశివరావు వందన సమర్పణ చేశారు,ఈ కార్యక్రమంలో నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు,కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, పంచదార్ల దుర్గాంబ,తాడి పైడియ్య,కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, జనసేన నాయకులు మహాదేవ అప్పాజీ. తెలుగుదేశం నాయకులు ఉమ్మడి శెట్టి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష,కార్యదర్శులు బెవర శ్రీనివాసరావు,చీరల రామస్వామి,తదితరులు నివాళులర్పించారు.

# నిజం గెలిచింది... నీతి నిలిచింది

- చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు
- కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం
- నాటి చీకటి రోజుకు నిరసనగా
- 53 కొవ్వొత్తులు వెలిగించిన టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్



**ఉండవల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజు రాజకీయ దురుద్దేశంతో జగన్ కుట్రపూరితంగా పెట్టించిన తప్పుడు కేసులో చంద్రబాబు గారిని అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారు. 53 రోజులు పాటు జైలులో నిర్బంధించారు. నాటి చీకటి రోజును నిరసిస్తూ.. 'నిజం గెలిచింది' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు గారికి ప్రజలు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ 53 కొవ్వొత్తులు వెలిగించారు. ఐదు దశాబ్దాల నిస్వార్ధ రాజకీయ విలువల శిఖరం నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యములా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని లోకేష్ పేర్కొన్నారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కి శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేశారు.

**మహారాజశ్రీ విజయవాడ 8వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి - చైర్మన్ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ వారి కోర్ట్ లో**

యం.వి.ఓ.పి. నెం. 217 / 2025

బిట్వీన్ :

**భట్రాజు లక్ష్మి నాగ సాయి కైలాష్**
S/o. భట్రాజు వెంకట లక్ష్మీ నరసింహ మూర్తి,
వయస్సు 16 సంవత్సరములు, విద్యార్థి,
నివాసం: డోర్ నెంబర్. 10-213/17,
శ్రీ నగర్ కాలనీ, సాయి బాబా టెంపుల్ సమీపంలో,
యర్రబాలెం (V), మంగళగిరి (M),
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
(పిటిషనర్ మైనర్ అయినందున, తన తండ్రి/గార్డియన్ BVLN మూర్తి ద్వారా ప్రతినిధ్యం వహించబడుచున్నారు. Cell No. 9704190707) --------పిటిషనర్

మరియు

**1. సఖమూరి భాను ప్రకాశ్ చౌదరి,**
S/o. వేణుగోపాల్ నాయుడు,
వయస్సు 32 సంవత్సరాలు, కార్ డ్రైవర్,
నివాసం: 50-87-8, F No.102,
విజయ కృష్ణ నివాస్, మధురానగర్,
విశాఖపట్నం - 530018
**(క్రైమ్ వెహికల్ AP39GG 2626 యొక్క డ్రైవర్)**

**2. ఎస్. వేణుగోపాల్ నాయుడు,**
S/o. సుందర రామయ్య,
వయస్సు 59 సంవత్సరాలు, కార్ ఓనర్,
నివాసం: 50-87-8, F No.102,
విజయ కృష్ణ నివాస్, మధురానగర్,
విశాఖపట్నం - 530018
**(క్రైమ్ వెహికల్ AP39GG 2626 యొక్క యజమాని)**

**3. ఇఫ్కో టోకియా జనరల్ ఇన్సూరెన్స్,**
రిప్రజెంటేడ్ బై లీగల్ మేనేజర్
పాలసీ జారీ కార్యాలయం,
ఇఫ్కో టవర్-II, ప్లాట్ నెం. 3, సెక్టార్ - 29,
గుర్గాన్, హర్యానా--122001.
మరియు
డోర్ నెం. 38-8-45, 2వ అంతస్తు, హూటల్ మిడ్‌సిటీ బిల్డింగ్,
ఎం.జి. రోడ్, పున్నమ్మతోట, లబ్బీపేట, విజయవాడ,
ఆంధ్రప్రదేశ్--520010.
**(క్రైమ్ వెహికల్ AP39GG 2626 యొక్క ఇన్సూరర్)**

--------ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకు సమన్లు అందజేయు నిమిత్తం ది.30.09.2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

**(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)**
**వాయిదా తేదీ : 30.09.2026**

ఇట్లు
**కునుకు రాజశేఖర్**
వారి తరపు అడ్వకేట్
గాంధీ నగర్, విజయవాడ--520003.

**In The Court of The II Addl Civil Judge (Junior Division) at Vijayawada**
OS No.1877/2021

Between :
Union Bank of India
Rep by its senior Branch, Manager, Governorpet Branch Vijayawada
-----------Plaintiff

And

M/s Glamour Beauty and GYM Center
Prop Gunala Surya Kumari
-----------Defendant

**SUBSTITUTE SERVICE OF SUMMONS**

Defendant :-
M/s Glamour Beauty and GYM Center
Rep by its Proprietor Gunala Surya Kumari
W/o Brahmaji Rao, D.No.29-37-18 Kothavanthena, Jagadam Vari Street, Eluru Road, Vijayawada

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియచేయవలసినదిగా శ్రీ పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున తేది : 21-9-2026వ తేది ఉదయం 10.30ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది : 21-9-2026**

ఇట్లు :
**L.V.V.N.Bhanu Priya**
**S.V.Subba Rao**
Advocates
Moghalrajpuram, Vijayawada
Cell No.9441463180
Vijayawada
01-9-2026

# ఎస్సీ ఎస్టీ బీసీఓసీ మైనారిటీ ఓటర్లు గుర్తింపు



**విస్సన్నపేట,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి మైనారిటీ ఇతర ఓట్లను గుర్తింపు తుది దశకు చేరుకోవటంతో గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు సర్వత్రా వినిపిస్తుంది. మండలంలో 144 వార్డులు ఉండగా 156 పోలింగ్ బూత్ లను ఎన్నికల ప్రక్రియకు అధికారులు ఇప్పటికే మౌలిక వసతులు కల్పించడం జరిగింది. చశీద్రుపట్ల పది వార్డులు ఉండగా పురుషుడు 644 మహిళలు 6 94 మంది వెరసి 13 38 మంది ఓటర్లు,కలగర 14 వార్డులకు 482 ఓటర్లు,కొర్లమండ 12 వార్డులు 23 95 , 12 వార్డులు 23 98 మంది ఓటర్లు లంబాడి తండా 8 వార్డులు 1170 , నరసాపురం 12 వార్డులు 35 41 ఓటర్లు, పుట్రెల 14 వార్డులు73 66, తెల్లదేవరపల్లి 12 వార్డులు 26 28 ,వేమిరెడ్డిపల్లి 12 వార్డులు380 4,విస్సన్నపేట 18 వార్డులు 14 2 65 ,మారెమండ 8 వార్డులు641, తాత కుంట్ల 12 వార్డులు3367 మండల వ్యాప్తంగా 46 995 మంది ఓటర్లు కలిగి ఉన్నారు రిజర్వేషన్ల ప్రక్రియ లో భాగంగా గ్రామపంచాయతీలకు రాబోయే ఎన్నికలలో రిజర్వేషన్ సర్కిల్ ప్రకారం ఎలాట్ చేయవలసి ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ఆశావహులు ప్రజలలో ఉండటం కోసమేరకుగా చెప్పుకోవచ్చు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి మానవతా అండ



**హనుమాన్‌జంక్షన్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి మానవతా హనుమాన్‌జంక్షన్ శాఖ అండగా నిలిచింది. వైద్య ఖర్చుల నిమిత్తం ఇద్దరికి చెరో రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహకారం అందించింది. హనుమాన్‌జంక్షన్‌లోని మానవతా కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాపులపాడు గ్రామంలో స్వీపర్‌గా పనిచేస్తూ అనారోగ్య కారణాలతో విధులకు దూరమైన కశింకోట నూకరాజు కుటుంబానికి రూ.5 వేల చెక్కును ఆయన భార్యకు అందజేశారు. అలాగే అప్పనవీడు గ్రామానికి చెందిన వల్లే మార్తమ్మ కుమారుడు రఘుబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ.5 వేల చెక్కును ఆయన తల్లికి అందించారు. ఈ కార్యక్రమంలో మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షురాలు ఇందిరాదేవి, కార్యదర్శి గణేష్‌బాబు, ట్రెజరర్ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు, కన్వీనర్ సత్యనారాయణ, డైరెక్టర్లు సుబ్బారావు, సుబ్బాచారి, సూర్యనారాయణ, రామచంద్రరావు, కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పరికరాలు తొలగింపు పై ఎమ్మార్వో కు ఫిర్యాదు




**విస్సన్నపేట,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాలకు సంబంధించి హద్దులు చూపితే ఇంటి నిర్మాణాలు చేసుకుంటామని విద్యుత్తు వైర్లు ఇతర పరికరాలు విద్యుత్ అధికారులు తొలగించడం పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈని మండల తాసిల్దార్ ప్రశ్నించగా ఇంటి నిర్మాణం జరిగే సమయంలో అన్ని వసతులు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, జ్ఞాన రత్నం జగనన్న కాలనీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది...!

- చరిత్రలో సెప్టెంబర్ 9 ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది
- రాజకీయ కక్షతోనే నాడు చంద్రబాబు నాయుడి పై అక్రమ కేసులు
- విలేకర్ల సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మూడు సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 9న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం హయాంలో అరెస్టు చేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని,చంద్రబాబు నిర్దోషి అని ఉన్నత కోర్టు తీర్పు ఇవ్వడంతో నిజమే గెలిచిందని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.అదే సమయంలో ఆ ఘటన ప్రజాస్వామ్య పరిరక్షణకు,నిజం గెలిచే దిశగా జరిగిన పరిణామాలకు నాంది పలికిన రోజుగా కూడా చరిత్రలో నిలిచిందన్నారు. మైలవరం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజల కోసం పర్యటిస్తున్న చంద్రబాబు నాయుడి గారిని అర్ధరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని ఆరోపించారు.రాజకీయ కక్షతోనే ఆయనపై కేసులు పెట్టి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు.చంద్రబాబు నాయుడిపై కేసు నమోదు చేసిన సమయంలో వందల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేసినప్పటికీ, అనంతరం దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో ఆ ఆరోపణలకు సంబంధించి అనేక అంశాలు మారిపోయాయని వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. యువతకు, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయా లను నేరాలుగా చిత్రీకరించే ప్రయత్నం జరిగింద ని అన్నారు.చంద్రబాబు అరెస్టు సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు పెద్ద ఎత్తున స్పందించి ఆయనకు అండగా నిలిచారని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు కూడా నైతిక మద్దతు ప్రకటించి నిరసనలు, దీక్షలు చేపట్టారని గుర్తుచేశారు.చంద్రబాబు ని 53 రోజుల పాటు జైలులో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, టీడీపీ శ్రేణులు ఉద్యమించాయని, అక్టోబర్ 31న ఆయన విడుదలయ్యే వరకు ఆ ఉద్యమం కొనసాగింద న్నారు.

**మైలవరం నియోజకవర్గంలోనూ అండగా నిలిచాం:** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మైలవరం నియోజకవర్గంలోనూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, నిరాహార దీక్షలు నిర్వహించాయని ఎమ్మెల్యే తెలిపారు.అప్పట్లో తాను ప్రతిపక్ష శాసనసభ్యుడి గా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా వ్యవహరించానన్నారు. చంద్రబాబు అరెస్టును సమర్థిస్తూ అప్పటి అధికార పార్టీ శాసనసభ్యులతో ప్రెస్‌మీట్లు నిర్వహించాలని పార్టీ నుంచి సూచనలు, పాంప్లెట్లు వచ్చినప్పటికీ తాను ఎక్కడా ఒక్క ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదని వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.మైలవరం నియోజకవర్గంలో చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా జరిగిన ధర్నాలు, నిరసనలను అడ్డుకునే ప్రయత్నం కూడా తాను చేయలేదన్నారు.గొల్లపూడిలో టీడీపీ నాయకులు, మహిళలు నిర్వహించిన కాగడాల ప్రదర్శన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.

**పవన్ కల్యాణ్ మద్దతు కీలకం:..** చంద్రబాబు అరెస్టు సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు అండగా నిలిచారని వసంత కృష్ణప్రసాదు తెలిపారు. చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు పవన్ కల్యాణ్ విమానాశ్రయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో అడ్డంకులు ఎదురైనా, చివరకు ఆయన చేరుకుని చంద్రబాబు కి మద్దతు ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో ఏర్పడిన రాజకీయ పరిణామా లు భవిష్యత్తులో కూటమి ఏర్పాటుకు బీజం వేశాయని పేర్కొన్నారు.చంద్రబాబు అరెస్టు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో పెరిగిన ఆగ్రహం, ఉద్యమం అప్పటి ప్రభుత్వ పతనానికి నాంది పలికిందని వసంత కృష్ణప్రసాదు తెలియజేశారు.అధికారంలో ఉన్న వారు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలనే విషయానికి ఈ ఘటన సజీవ ఉదాహరణగా నిలిచిందన్నారు.

**నిజమే గెలిచింది.. న్యాయమే గెలిచింది:** చంద్రబాబు అరెస్టు వ్యవహారంలో న్యాయపోరాటం సుదీర్ఘమైన ప్రక్రియ అని, కోర్టు ల తీర్పులపై తాను వ్యాఖ్యానించదలుచుకోలే దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అయితే కాలపరీక్ష లో చివరకు నిజమే గెలిచిందని,న్యాయమే గెలిచిందని అన్నారు.

**53 కొవ్వొత్తులతో సంఘీభావం:** చంద్రబాబు నాయుడి ని 53 రోజుల పాటు జైలులో ఉంచినందుకు గుర్తుగా సెప్టెంబర్ 9న సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యాల యాలు, ఇళ్ల వద్ద 53 కొవ్వొత్తులు వెలిగించి ఆయనకు సంఘీభావం తెలపాలని ప్రజలకు, టీడీపీ శ్రేణులకు వసంత కృష్ణప్రసాదు పిలుపుని చ్చారు.వ్యక్తిగత దాడులు, వ్యక్తిగత ద్వేషాలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై నా ఉందన్నారు.చంద్రబాబు అరెస్టు సమయంలో ప్రజలు ఆయన వెనుక నిలబడటం ద్వారా ప్రజాస్వామ్య శక్తిని చాటారని పేర్కొన్నారు.

**జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి:** అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా తన తప్పును గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వసంత కృష్ణప్రసాదు డిమాండ్ చేశారు.చంద్రబాబు నాయుడి ని ఉద్దేశపూర్వకంగా, రాజకీయ దురుద్దేశంతో అరెస్టు చేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన రాజకీయ బలాన్ని ఆధారంగా చేసుకుని ప్రతిపక్ష నాయకుడిపై చర్యలు తీసుకోవడం ఎంతటి ప్రతికూల ఫలితాలకు దారితీస్తుందో చంద్రబాబు అరెస్టు ఘటన నిరూపించిందన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించి తగిన విధంగా స్పందించా రని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ పాత్రికేయ ప్రతినిధులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం

-విద్యార్థులకు ఎమ్మెల్యే కొలికపూడి దిశానిర్దేశం



**తిరువూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. గత రెండు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో జరిగిన శిక్షణ తరగతుల సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు.

**విద్యార్థులకు ఆయన ఇచ్చిన సందేశం ఇదే:** ముఖ్యమంత్రి గారు అన్నారు – మంచి నాయకుడికి ఓడిపోయే నియోజకవర్గం ఇచ్చినా గెలిపిస్తాడు, నాయకత్వం లేని వాడికి గెలిచే సీటు ఇచ్చినా ఓడిపోతాడు. అంటే స్థానం ముఖ్యం కాదు, మనిషిలోని నాయకత్వమే ముఖ్యం. అలాగే చదువు కూడా. అన్ని వసతులు, ఏసీ క్లాస్ రూములు ఉన్న పెద్ద ప్రైవేట్ స్కూల్లో చదివినా, చదువుపై ఇంట్రెస్ట్ లేకపోతే పరీక్షల్లో తప్పుతాడు. కానీ కిటికీలు కూడా సరిగా లేని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా, పట్టుదల ఉంటే ఆ విద్యార్థి అన్ని పోటీ పరీక్షల్లో నెగ్గి IAS, IPS లు అవుతాడు. మీరు ఇప్పుడు డిగ్రీ చదువుతున్నారు. ఇది ఒక మెట్టు మాత్రమే. మీ లక్ష్యం ఉన్నతంగా ఉండాలి. మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి. తిరువూరు నుంచి కూడా రాష్ట్ర స్థాయిలో గొప్ప స్థానాలకు ఎదగాలని నేను కోరుకుంటున్నాను. మీకు ఏ లైబ్రరీ కావాలన్నా, ల్యాబ్ కావాలన్నా చెప్పండి, నేను మంజూరు చేయిస్తాను. కానీ చదవాల్సింది మాత్రం మీరే."విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం సోషల్ మీడియాను పక్కన పెట్టి, పుస్తకాలతో స్నేహం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు గ్రేటర్ వారి ఆధ్వర్యములో 550 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షల శిబిరం.




**ఏలూరు జిల్లా నూజివీడు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో లయన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు గ్రేటర్ వారి ఆధ్వర్యములో, ఎల్.ఎన్.పి.దివ్య వాణి (డి.సి.ఫర్ విజన్ కేర్ ) సౌజన్యంతో, పి.ఎం.ఎస్.ఆర్.ఆర్.జెడ్.పి బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు అందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా జరిగిన సభలో ఎల్ ఎన్. పి.దివ్యవాణి మాట్లాడుతూ " అన్ని అవయవాలలో కన్ను అతి ప్రధానమైనది అని,వాటిని అతి జాగ్రత్తగా చూపుని కాపాడుకోవాలని "అన్నారు.ఎవరికైతే కళ్ళ జోళ్ళు అవసరమో వారందరికీ కళ్ళ జోళ్ళు ఉచితముగా లయన్స్ క్లబ్ తరపున అందిస్తామని " ఆవిడ తెలియచేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ఎం. శ్రీమతి డి.వి. యల్. పుష్ప లత, లయన్స్ అధ్యక్షులు ఎల్ ఎన్. మారగాని నారాయణ రావు, ఎల్.ఎన్. బివిఎస్టి సాయి, ఎల్ ఎన్. ఎస్. సంధ్య , ఎల్ ఎన్. నెలకుర్తి కొండల రావు, ఎల్ ఎన్. కాలి సురేష్ బాబు, ఎల్ ఎన్.కోలాహలం ప్రసాద రాజు మాస్టారు, ఎల్ ఎన్. ఎస్.కె. రఫీ, ఎల్ ఎన్. పి.కృష్ణ ప్రసాద్, వి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, మురళీ మాస్టర్లు ,కొండపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం 550 మందికి కంటిపరీక్షలు నిర్వహించినారు. ఈ కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన ఎల్ ఎన్. పి.దివ్య వాణి లయన్స్ క్లబ్,నూజివీడు తరపున ధన్యవాదములు. లయన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు గ్రేటర్.

# బీసీ గురుకులానికి కొత్తగొల్ల క్రిష్ణ ఎల్ఈడి లైట్స్ అందజేత

- అభినందించిన ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి



**పఠాన్ చెరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామంలోగల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలకు పెద్ద కంజర్ల గ్రామానికి చెందిన కొత్త గొల్ల క్రిష్ణ, గురుకుల పాఠశాల, అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా పాఠశాలకు ఎల్ ఈడిలైట్లను ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి ఆధ్వర్యంలో లైట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారికి ఆర్సిఓ రాజేశం, మరియు పాఠశాల సిబ్బంది. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ అనిల్ కుమార్,డిప్యూటీ వార్డెన్ రాజస్వామి, ఉపాధ్యాయులు ఏసురత్నం, దేవులపల్లి రమేశ్,పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ భోజనం' వేదికగా అధికార, ప్రతిపక్ష నేతల స్నేహపూర్వక కరచాలనం



**తిరువూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తిరువూరు బైపాస్‌లో కొత్తగా ప్రారంభమైన 'అమ్మ భోజనం' రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఓ ఆసక్తికరమైన దృశ్యానికి వేదికైంది. సాధారణంగా వేదికలపై ప్రత్యర్థులుగా కనిపించే తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఇద్దరూ ఈ కార్యక్రమానికి హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. కార్యక్రమంలో భాగంగా ఇద్దరు నేతలు ఒకరినొకరు కలుసుకుని, సాదరంగా కరచాలనం చేసుకున్నారు. అనంతరం రెస్టారెంట్‌లో భోజనం చేశారు. రాజకీయంగా భిన్న పార్టీలకు చెందిన నేతలు అయినప్పటికీ, ఈ సందర్భంగా వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి స్నేహపూర్వకంగా పలకరించుకోవడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, "రాజకీయాలు వేదికల వరకే... మనుషులుగా కలిసిపోతారు" అంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు. మొత్తానికి ఓ చిన్న రెస్టారెంట్ ప్రారంభోత్సవం తిరువూరు రాజకీయాల్లో ప్రత్యర్థులైన ఇద్దరు నేతల మధ్య సఖ్యతకు వేదికగా నిలిచింది.

# మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 11న మెగా జాబ్ మేళా

**మైలవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (JKC), 'వికాస' (VIKASA) సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 11వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 10 ప్రముఖ బహుళజాతి సంస్థలు (MNCs) పాల్గొని ఐటీ (IT), నాన్-ఐటీ (Non-IT) విభాగాల్లోని వివిధ ఉద్యోగాల కోసం అభ్యర్థుల ను ఎంపిక చేయనున్నాయన్నారు.అభ్యర్థులు 10వ తరగతి, ఐటీఐ (ITI), డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్ (B.Tech) మరియు పీజీ (PG) ఉత్తీర్ణులైనవారు అర్హులని తెలిపారు.ఎంపిక, ప్రతిభ ఆధారంగా నెలకు వేతనం రూ.14,000 నుంచి రూ.50,000 వరకు ఉంటుందని వెల్లడించారు.ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థు లు అప్‌డేట్ చేసిన రెజ్యూమ్ (Multiple copies of Resume), అన్ని విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపి, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలియజేశారు.ఆసక్తి గల అభ్యర్థులు క్రింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/nWiLKJuPJRbXX5in6 ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సపావటు మాధవి కోరారు.

# పెరిగిన నిత్యావసరాల ధరల నియంత్రణలో కూటమి ప్రభుత్వం వైఫల్యం!

- వంట సరుకులు ధరలు కొనేవాడికి ఆకాశంలో...అమ్మేవాడికి పాతాళంలో!!
- దళారులకు, పెట్టుబడి దారులకు సంపద సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య

**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** "కొనబోతే కొరివి...అమ్మబోతే అడివి" అన్న చందంగా రాష్ట్రంలో కూటమి పాలన నడుస్తుందని, సామాన్య ప్రజలు పెరిగిన నిత్యవసరాల ధరల స్థాయికి తగ్గట్టు ఆదాయం పెరగక పోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆకలిని, ఆశలను చంపుకొని బతకాల్సిన పరిస్థితులు నేడు రాష్ట్రలో నెల్లకొన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసరాల ధరలు సామాన్యునిపై గుదిబండగా మారాయి అని, ప్రభుత్వం వెంటనే నిత్యవసరాల ధరల స్థిరీకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమతి ఈ నెల 9 వ తేదీన రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక వన్ టౌన్, పంజా సెంటర్ లో సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరరరావు అధ్యక్షతన నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యవసరాల ధరలు తగ్గించి పేదవానికి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ధరల తగ్గించడం పక్కకు పెట్టి గతంలో అంటే 2024 నాటికీ ఉన్న ధరలను అమాంతం పైకి ఎగబాయించి సమస్య ప్రజలకు కనీసం ఆకలి తీర్చుకునే హక్కును కూడా హరించే విధంగా ధరల పెరుగుతున్నప్పటికీ కూటమికి ప్రభుత్వం ధరల నియంత్రణకు అదేవిధంగా పంట పండించిన గిట్టుబాటు ధరల కల్పనకకు పటిష్ట చర్యలు చేపట్టకుండా, దళారీ, బ్లాక్ మార్కెట్ వ్యవస్థకు కొమ్ముకాస్తూ పెట్టుబడి దారులకు సంపద సృష్టే ప్రధాన ఏజెండగా పాలనా సాగిస్తుందని ఎద్దేవా చేసారు. నేడు రాష్ట్రంలో ప్రజల ఆహార అవసరాలు తీర్చే బియ్యం ధర కేవలం రెండు నెలల వ్యవధిలో బస్తాకు 500 రూపాయలు పెరగడం, వంట నూనె, చక్కెర, ఉల్లిపాయలు, పప్పులు ఇలా ఏది కావాలన్నా ఈ రోజు గతంలో ఉన్న ధరలకు రెండు నుండి నేడు రేట్లు అధికంగా చెల్లించాల్సిన పరిస్థితి దాపురించిందని, మరి ఈ రోజు ఆ ధరలను అందుకునే స్థాయిలో సామాన్యుని ఆదాయం పెరిగిందా అని ప్రభుత్వాన్ని ప్రశించారు. మరో పక్క మరో పక్క రాష్ట్రంలో పంట పండించిన రైతుకు మాత్రుమమ్ గిట్టుబాటుధర లేక అలమటిస్తున్నాడని మరి పెరిగిన ఈ దరల







వ్యత్యాసం ఎవరి జేబులలోకి చేరుతుందని ప్రశించారు. పెరుగుతున్న నిత్యవసరాల కొరత ఆసరాగా చేసుకొని దళారులు నిత్యవసరాలను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ ప్రజల అవసరాలను వారి ఆదాయవానరాలుగా మారుస్తుంటే పాలకులు బ్లాక్ మార్కెట్ దళారులకు, పెట్టుబడి దారులకు సంపద సృష్టిస్తూ సామాన్యునికి వెన్నుపోటు పొడుస్తోందని, మరో పక్క కేంద్ర ప్రభుత్వం యుద్ధాల పేరుతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రికార్డు స్థాయికి పెంచి వారి రికార్డులను వారే అధికమించే దిశగా పాలనా సాగించడంతో దరల పెరుగుదలకు ఈ రోజు రవాణా వ్యయం పెరగటం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా నిత్యవసరాలైన బియ్యంతో పాటు, చక్కర, వంటనూనె, పప్పులు వంటి 14 రకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అదేవిధంగా ధరల స్థిరీకరణకు, బ్లాక్ మార్కెట్ నిరోధానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరించి వ్యవహరిస్తే రానున్న రోజులలో ప్రజల సహకారంతో బ్లాక్ మార్కెట్ అరికట్టేందుకు అవసరమైతే గోడౌన్ లపై మేమే దాడులు నిర్వహించి ప్రజలకు నిత్యవసరాలను ప్రజలకు అందుబాటులకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ కూటమి నేతలు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ధరల స్థిరీకరణ నిది ఏర్పాటు చేయాలని ప్రజలకు నిత్యవసరాలను అందుబాటులోకి తెచ్చేందుకు తక్షణం చర్య క్రింద చౌకధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసరాలను అందిచాలని లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా పాలక ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు బట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గంబ,కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, కొడాలి ఆనందరావు,ఎస్.కె.నజీర్, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కె.ఆర్.అంజనేయులు, ఎఐవైఎఫ్ నగర అధ్యక్షకార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎం.సాయికుమార్ మహిళా సమాఖ్య నాయకులు బంకా ఝాన్సీ, దుర్గాసి రమణమ్మ, డి.పుష్ప చింతాడ పార్వతి, ఎన్.భాగ్యలక్ష్మి, సిహెచ్.అనిత,షైనీ, తౌడమ్మ, మూలి ఇందిరా,ఆర్.అనసూయ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్, నాయకులు ఆర్.పిచ్చయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అప్సర్ , సిపిఐ నగర నాయకులు మోకా దుర్గారావు, బోరా రామకృష్ణ, మురుగేషన్ రాము, పడాల కనకారావు, లంక ప్రసాద్, కొండపల్లి క్రిష్ణ, మూలి శ్రీమనారాయణ, పత్తిపాటి రాజు, కాళ్ళ చిన్నప్ప, ఎర్రసని జోసెఫ్, బెవర శ్రీను, రాయన గుర్నాధం, పగిడికత్తుల రాము, ఆటో విజయ్, గంధవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో అమృత్ కేంద్ర బృందం పర్యటన



**విజయవాడ పశ్చిమ ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు కేంద్ర గృహ నిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ( ఎమ్ ఓ హెచ్ యు ఏ )కు చెందిన అమృత్ కేంద్ర బృందం బుధవారం నగరంలో పర్యటించింది. ఈ సందర్భంగా అమృత్, ఎమ్ ఓ హెచ్ యు ఏ టెక్నికల్ కన్సల్టెంట్ డా. అవినాష్ కె. వర్మ, డిప్యూటీ అడ్వైజర్ విపిన్ కుమార్ పటేల్‌లతో కూడిన కేంద్ర బృందం ఆర్.ఎల్. నగర్‌లోని సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి ), రాణిగారితోటలోని ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హెచ్ బి కాలనీ లోగల అమృత్ పార్క్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతి, నిర్వహణ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది.విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ పి సత్యకుమారి ఆధ్వర్యంలో అమృత్ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. ప్రాజెక్టుల పురోగతి, నిర్మాణ నాణ్యత, సాంకేతిక అంశాలు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై అధికారులు కేంద్ర బృందంతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి, మురుగునీటి శుద్ధి మరియు తాగునీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో అమృత్ పథకం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టుల పనులు నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ పర్యటనలో ఏ పి యు ఎఫ్ ఐ డీ సీ, పి డీ ఎమ్ సీ బృందం లో మొహమ్మద్ భట్టో, టీం లీడర్ సౌత్ రీజియన్, వి.జయ ప్రకాష్, డిప్యూటీ టీం లీడర్ నార్త్ రీజియన్, వీఎంసి సూపరింటెండింగ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్)కె. దుష్యంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణకు ప్రముఖ శిక్షణ సంస్థల నుండి టెండర్ల ఆహ్వానం...

-సంచాలకులు డా.ఏ.మల్లికార్జున.



**విజయవాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని బీసీ భవన్ నందు గల 'ఏపీ స్టేట్ స్టడీ సర్కిల్' ద్వారా 2026--27 విద్యా సంవత్సరానికి గాను బీసీ అభ్యర్థులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ మరియు మెయిన్స్) ఉచిత శిక్షణ (3వ బ్యాచ్) అందించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని సంచాలకులు డా. ఏ మల్లికార్జున తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హత గల ప్రముఖ శిక్షణా సంస్థల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానిస్తున్నారన్నారు. ఆన్‌లైన్ షార్ట్ టెండర్ నోటిఫికేషన్ ఈనెల10న విడుదల కానుండగా, టెండర్ దాఖలుకు ఈనెల (సెప్టెంబర్ 17) ఆఖరి తేదీ అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రీ-బిడ్ సమావేశం అక్టోబర్ 1న నిర్వహిస్తామని, టెండర్ల పరిశీలన మరియు ఖరారు అక్టోబర్ 5న జరుగుతాయన్నారు. పూర్తి వివరాలకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చునని బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ.మల్లిఖార్జున ఆ ప్రకటనలో తెలిపారు.

## పల్లెల్లో స్వచ్ఛపదంతో ప్రజారోగ్యం...





**గుడ్లవల్లేరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మండలంలోని గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛపదం ప్రజారోగ్యానికి దోహదపడుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని వడ్లమన్నాడు, గుడ్లవల్లేరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపదం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛపదంపై గ్రామ పంచాయతి కార్యదర్శుల పని తీరును ఆయన పరిశీలించారు. మొక్కలను నాటిన ఆయన స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. మండలంలో ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛపదం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, లోహిత, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి - యువజన, విద్యార్థి సంఘాలు

● పోలీసు శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి





**కాకినాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పోలీసు కానిస్టేబుల్ పోస్టులు సంఖ్య 11,639 పెంచి, సోమవారం కాకినాడ లో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులపైన, శ్యామ్ సంస్థ పైన పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న డిమాండు చేశారు. బుధవారం విద్యార్థి - యువజన సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ టౌన్ లో సుందరయ్య భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి డివైఎఫ్ఐ నాయకులు టి. రాజా అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరుద్యోగ అభ్యర్థులు పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 11, 639 పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారని అందులో భాగంగా సోమవారం కాకినాడ కొండయ్యపాలెం బ్రిడ్జి నుంచి శాంతియుతంగా ప్రదర్శన చేసుకుంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా ఆందోళన చేశారని, శాంతియుతంగా నిరసనలు చేస్తే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. అక్రమ కేసులతో ఉద్యమాన్ని అపలేరని గుర్తు చేశారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులపైన, శ్యామ్ పైన పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ యువత పై పోలీసులు వేధింపులు అపాలని డిమాండు చేశారు. హోంమంత్రి విడుదల చేసిన విడియోలో అబద్ధాలు చెప్పరని గుర్తు చేశారు. ముందుగా 20 మంది నిరుద్యోగ అభ్యర్థుల పైన కేసులు పెట్టారని తీవ్ర వ్యతిరేకత రావడంతో తీసివేశారని అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహకార దర్శి వై. బాబి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ, మాట్లాడుతూ నిరుద్యోగులకు మద్దతుగా వెళ్ళిన డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులపైన, శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత గుంటూరు శ్యామ్ పైన 3వ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసులు బనాయించడం అన్యాయమన్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ పోస్టులు సంఖ్య పెంచాలని ఆందోళన చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే పోలీసు కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండు చేశారు.రిటైర్డు ఉపాధ్యాయులు జి. ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ నిరుద్యోగ అభ్యర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తే వాళ్లకు మద్దతు ఇచ్చిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మీద అక్రమంగా కేసులు పెట్టడం దారుణం అన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ డాక్టర్ కె. కిషోర్ కుమార్ వినతిపత్రం అందించడం జరిగింది. విద్యార్థి, యువజన సంఘాల నాయకుల మీద పెట్టిన కేసులు మీద విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పెద్దింశెట్టి రామకృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యం, లోవరాజు నగర నాయకులు మణికంఠ, సురేష్ డివైఎఫ్ఐ నాయకులు సాహిత్, వాసు, ఆదర్శ కార్తిక్, రామకృష్ణ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ మంథన్ వేదికపై మన రైజ్..!

● గ్రామీణ మహిళా సాధికారతలో వినూత్న చొరవకు గుర్తింపు

● జాతీయస్థాయి గౌరవం సమష్టి కృషికి దక్కిన ఫలితం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** గ్రామీణ మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పిస్తూ, వారిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు ప్రోత్సహించేందుకు జిల్లాలో అమలుచేస్తున్న రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ (రైజ్) కార్యక్రమానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగం, స్వయం సహాయక సంఘాల మహిళలు, భాగస్వామ్య సంస్థల సమష్టి కృషికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం అధికారులతో కలిసి కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ మంథన్ వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, మహిళలను స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ వెబినార్‌ను నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకత రంగాల్లో జిల్లాల స్థాయిలో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాలను జాతీయ స్థాయిలో పరస్పరం పంచుకునేందుకు 'స్కిల్ మంథన్'ను వేదికగా రూపొందించారు. ఈ వెబినార్‌ను మహిళలకు స్థిరమైన జీవనోపాధి నిర్మాణం అనే అంశంపై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మహిళల జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం అమలుచేస్తున్న వినూత్న కార్యక్రమాలను ప్రదర్శించారు. అందులో ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన రైజ్ కార్యక్రమాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. వెబినార్ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త ఆలోచనకు అనుగుణంగా మహిళలను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది, వారి సామర్థ్యాలను ఆదాయ వనరులుగా మలచే దిశగా గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం పనిచేస్తోందన్నారు. నీతి ఆయోగ్, సెర్ప్ తదితర శాఖల సహకారంతో విజయవంతంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైజ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తూ, ఎన్‌టీఆర్ జిల్లాను మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల రెగ్యులర్ అంశంకు సమాధానం చెప్పాలి

-ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టీ యు సీ డిమాండ్



**విజయవాడ పశ్చిమద,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రెగ్యులర్ చేసే యోచన ఉందో లేదో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టీ యు సీ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటిదాస్ పోరుమామిళ్ళ సుబ్బరాయుడులు డిమాండ్ చేశారు.బుధవారం గొల్లపూడి లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటనకు గడువడిగి 4డిఎలకు గాను 2డిఏల విడుదలకు గడువడిగి మధ్యంతర భృతి స్పష్టంగా ప్రకటించకుండా ఉద్యోగ సంఘాల వారిని మభ్యపెట్టిందన్నారు. ధరల శరాఘాతుకానికి కుదేలవుతున్న ఔట్ సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను ఆదుకునే చర్యలేవన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం ఇచ్చి చంద్రబాబు చేతులు దులుపుకున్నారన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ పార్క్ కూలీల విద్యార్థులకు మోడీ చేయి చూపడం అన్యాయం అన్నారు. మధ్యంతర భృతిని తక్షణం ప్రకటించకపోతే కార్మికుల జీవనం ఎలాగో తెలపాలన్నారు. రిటైర్డ్ అయిన మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలె మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను 60 నుంచి 62 ఏండ్లకు పదవీ విరమణ వయసు పెంచడానికి ఎమ్ ఏ యు డీ సిద్ధపడుతున్నా ప్రభుత్వం ఆపడశీ దుర్మార్గం అన్నారు. మున్సిపల్ కాలనీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని అలాగే ఔట్ సోర్సింగ్ మున్సిపల్ కార్మికులకి పీఆర్సీ తో పాటు డి ఏ అందివ్వాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో విపత్తుల్లోనూ గోదావరి పుష్కరాల్లోనూ విధులను బహిష్కరిస్తామని ప్రజా ఆరోగ్యానికి జరిగే ఆటంకానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి భజంత్రి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బుడ్డే రాజా రాష్ట్ర సమితి సభ్యులు శివ ప్రసాద్ లు పాల్గొన్నారు..

# సర్వీస్ ఇనాం భూములపై బేషరతుగా నిషేధం ఎత్తివేయాలి

● పదేళ్లుగా పడ్డ క్షోభకు నష్టపరిహారం ఇవ్వాలి

● రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధరణికోట వెంకటరమణ డిమాండ్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ ఇనాం భూములపై విధించిన నిషేధాన్ని బేషరతుగా ఎత్తివేయాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు, విద్యావేత్త, ప్రముఖ జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ డిమాండ్ చేశారు. పదేళ్లుగా ఇనాం బాధితులు ప్రభుత్వ నిర్ణయంలో జాప్యం కారణంగా పడుతున్న మానసిక వేదనకు పరిహారం కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం జగ్గయ్యపేట ఎన్టీఆర్ సర్కిల్లో ఇనాం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడో రోజు రిలే నిరాహార దీక్షలను ధరణికోట జగ్గయ్యపేట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధారా వినోద్ బాబు, సెక్రటరీ మరియదాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన తప్పిదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి భూముల నిషేధంపై ఎత్తివేయాలని డిమాండ్ చూశారు. పదేళ్లుగా బాధితులు ప్రభుత్వాలు చుట్టూ తిరుగుతున్న స్పందించకపోవడంతో రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దీనస్థితికి రావటం దారుణ మని, ప్రజాస్వామ్యంలో ఈ తరహా పాలనకు చోటు లేదని చెప్పారు.జగ్గయ్యపేటలోని 900 రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాల మద్దతు ఉంటుందని వారు చెప్పారు.

**చెవిలో పువ్వుతో నిరసన ..** పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యను పరిష్కరిస్తాయని నమ్మామని వారు మాత్రం తమ చెవులో పూలు పెట్టి మభ్యపెట్టి కాలహరణం చేశారని ఇనాం భూభాదితులు ఆగ్రహం వ్యక్తం చేశారు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు ప్రభుత్వానికి ఆర్థికంగా ఎలాంటి నష్టం లేకున్నా కోటి మంది బాధితుల సమస్యను పరిష్కరించేందుకు మనసు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్వీస్ ఇనాంబు బాధితుల సంఘం ప్రతినిధులు ఎలవర్తి అచ్యుతరామయ్య గద్దె సుధీర్, కాకరపర్తి వెంకట రమేష్, కుక్కడపు ప్రసాద్, నూకల బాలకృష్ణ, కళ్యాణం మురళి, యలవర్తి శరత్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి వి సత్యనారాయణ, సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జీవరత్నం, సభ్యులు దానయ్య, భాగ్యరాజా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

● భాగ్యరథి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ మానవహారం

● నిధుల విడుదలలో జాప్యంతో విద్యా ప్రమాణాలకు విఘాతం: కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్





**చింతల్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీపీడీఎంఏ ఇచ్చిన పిలుపులో భాగంగా చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది రోడ్డుపైకి వచ్చి భారీ మానవహారం నిర్వహించారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా, బకాయిలను విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థుల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క విద్యార్థీ ఉన్నత విద్యకు దూరం కాకూడదని స్పష్టం చేశారు. నిధుల విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం కారణంగా కళాశాలల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, లెక్చరర్లు, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ల్యాబ్‌లు, లైబ్రరీలు, డిజిటల్ తరగతుల వంటి మౌలిక వసతుల కల్పనపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయడంతో పాటు, ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే నిధులు విడుదలయ్యేలా శాశ్వత విధివిధానాలు రూపొందించాలని టీపీడీఎంఏ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం , వైద్య పరీక్షలు



**రౌతులపూడి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో పాటు వారికి నిత్యం సూచనలు సలహాలు పరీక్షలు చేయడం ఆసుపత్రి సిబ్బంది నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం బుచ్చి సీతమ్మ బహుదూర్ వారి ద్వారా ఏర్పాటు చేసిన విందు సుమారు 150 మంది గర్భిణీ స్త్రీలకు అందించారు.డాక్టర్ ఎ.సౌమ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ముందుగా ఆహారం తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరియమ్మ జననం ఈ లోకానికే మహోత్సవం -ఫా.మేడేపల్లి థామస్

జి.కొండూరు గ్రామంలో మేరీమాత జన్మదిన మహోత్సవం



**జి.కొండూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** కొండపల్లి విచారణ జి.కొండూరు ఆర్ సి యం చర్చి సంఘస్తుల ఆధ్వర్యంలో యేసుక్రీస్తు కన్నతల్లి మరియమాత జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా విశ్వాసులందరు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.విచారణ గురువు ఫా.మేడేపల్లి థామస్ ప్రసంగిస్తూ కన్య మరియ పరిశుద్ధురాలు యేసుక్రీస్తుకు జన్మనిచ్చిన మరియమ్మతల్లి జన్మదినోత్సవశీలో పాలుపంచుకున్న వారందరికీ ప్రభు యేసుక్రీస్తు ఆశీస్సులు తల్లి మరియ దీవెనలు నిండుగా వుంటాయన్నారు.తన్ను నమ్మి తననాశ్రయించిన ప్రతి ఒక్క భక్తుని కోర్కెలు మనవులు తీరుస్తుందని, ఆ తల్లి జీవితమే ఓ గొప్ప ఆదర్శమని బోధించారు. తల్లి పుట్టిన రోజు సందర్భంగా జి.కొండూరు గ్రామ వీదుల్లో మరియతల్లి స్వరూపాన్ని తేరు పల్లకిలో ప్రదర్శిస్తూ, భక్తి విశ్వాసాలతో జపమాలను ధ్యానిస్తు, భక్తి గీతాలను ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించి తదనంతరం దేవాలయశీ పరిశుద్ధ దివ్య పూజాబలిని నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు కేక్ ను కట్ చేసి భక్తుల కు పంచారు. చర్చి సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# ఎస్ వీ పల్లి లో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**పెడన,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పెడన మండలం శేరివర్తపల్లి గ్రామంలో నిర్వహించిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భూ హక్కుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు స్పష్టమైన హక్కు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ప్రభుత్వ రాజము-ద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందడం ద్వారా వారి భూ హక్కులకు మరింత భద్రత స్పష్టత లభిస్తుందని అన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందుబాటులో ఉండటం వల్ల బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందడం వంటి అంశాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరిగేలా వారి భూ హక్కులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పంచకర్ల సురేష్ జడ్పీటీసీ అర్జా నగేష్ టీడీపీ మండల అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ దావోజిపాలెం బ్యాంకు ప్రెసిడెంట్ కాగిత నాగేశ్వరావు యరగని వీరరాఘవులు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ శీరం సురేష్ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు.

# నేటితో దిగ్విజయంగా ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**విజయవాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు సెప్టెంబరు 4 న శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వీఎంసి పార్క్, రాజరాజేశ్వరి పేట దగ్గర వేదిక నిర్మించి , కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 6 వ రోజు సెప్టెంబర్ 9న ఈ రోజు అనగా బుధవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు . బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి, హారతి ఇచ్చి ప్రారంభించారు. శ్రీకృష్ణ కొలువు ప్రాంగణం నుండి బయలుదేరి వాటర్ ట్యాంక్ రోడ్, పోలీస్ స్టేషన్ రోడ్, జయలక్ష్మి నగర్, తదితర ప్రాంతాల్లో జరిగి మరల శ్రీకృష్ణ కొలువు ప్రాంగణం వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రాజరాజేశ్వరి పేట పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో లిత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- విజయవాడ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కాళ్ల సత్యం, ఉష శ్రీ, తిరుపతిరావు, సురేష్, దుర్గారావు, సూరప్పుడు సీతప్పుడు, చంద్రబాబు, సూరమ్మ , అప్పలనరమ్మ , లక్ష్మి, ప్రవీణ, యశోద, ఉమా, పైడప్పుడు, నాగరాజు,చెంచు, యశస్విని , గౌరీ తదితరులు పాల్గొన్నారు. ఊరేగింపు, జన్మాష్టమి ఉద్దేశ్యం:- దేవుడే మనిషి గా అవతరించి మనిషి.గా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని., కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్య అష్టమి తిథి లో పుట్టి జ్ఞాన అజ్ఞానములకు వారధి గా ఉన్నాడనీ, ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నాము అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా "బిజినెస్ ఎక్స్‌పో--2026"

- ఉద్యోగాలు కోరేవారిగా కాక.. కల్పించే వారిగా ఎదగాలి: పారిశ్రామికవేత్త వి. విద్యాసాగర్
- విద్యార్థుల ప్రాజెక్ట్ స్టాళ్లకు రూ.2,000 చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతి



**చింతల్, సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో విద్యార్థులలో సృజనాత్మకత, వ్యాపార దృక్పథం, పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో "భాగ్యరథి బిజినెస్ ఎక్స్‌పో--2026" బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త వి. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వి. విద్యాసాగర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కేవలం మంచి మార్కులు మాత్రమే సరిపోవని, పట్టుదల, నిరంతరం శ్రమించే తత్వం, కొత్తగా ఆలోచించే సాహసం అవసరమని పేర్కొన్నారు. కామర్స్ విద్యార్థిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ అంతర్జాతీయ స్థాయి సంస్థలను తీర్చిదిద్దిన అనుభవాలను పంచుకున్నారు. నేటి తరం విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పుష్కలంగా ఉందని, ఆలోచనలకు పదును పెట్టి భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌కు రూ.2,000 చొప్పున వ్యక్తిగతంగా ప్రోత్సాహక నగదును అందజేశారు. ఎక్స్‌పోలో భాగంగా పర్యావరణ హిత గణపతులు, సేంద్రీయ ఎరువులు, నీటి శుద్ధి ప్రక్రియలు, చేనేత వస్త్రాల ప్రాముఖ్యత, స్టాక్ మార్కెట్ విశ్లేషణ, ఆహార కల్తీ గుర్తింపు వంటి 12 విభిన్న అంశాలపై విద్యార్థులు వినూత్న స్టాళ్లను ఏర్పాటు చేసి సందర్శకులను ఆకట్టుకున్నారు. కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం ఉద్యోగార్థు లుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి ఎక్స్‌పోలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు మార్కెటింగ్, వ్యాపార నిర్వహణపై ప్రత్యక్ష అనుభవం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ అధ్యాయానికి యు.ఎఫ్.ఆర్.డబ్ల్యూఏ అధ్యక్షుడిగా బాబ్జీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** యు-నైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ తెలంగాణ రాష్ట్ర సమాఖ్యకు చెందిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యాయం అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది శ్రీ వై. బాబ్జీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ అల్వాల్‌లో జరిగిన ఫెడరేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల కార్యకలాపాల్లో బాబ్జీకి దశాబ్దాల అనుభవం ఉంది. 1980లలో బాగ్‌లింగంపల్లి RWAతో తన సేవలను ప్రారంభించిన ఆయన, 2000లలో సంజీవరెడ్డి నగర్ RWAతో పనిచేశారు. ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ధరణి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజరీ కౌన్సిల్ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. సమావేశానికి ఖఖీవ=ఔెం, జశీ=ఔూ వ్యవస్థాపకులు డాక్టర్ రావు వి.బి.జె. చెలికాని అధ్యక్షత వహించారు. బాబ్జీ రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షుడిగానూ, UN-Habitat వ్యవహారాల బాధ్యతలతో పాటు కాన్ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా జాతీయ మండలి సభ్యుడిగా కూడా వ్యవహరించనున్నారు. సమావేశంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యాయం అధ్యక్షుడిగా సాగరం శ్రీధర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యాయం అధ్యక్షుడిగా రమణ ఈశ్వరగిరి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌ను హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించే ప్రతిపాదన నేపథ్యంలో, మున్సిపల్ స్థాయిలో ఫెడరేషన్ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు UFeRWAs తెలిపింది. పట్టణ సమస్యలు, పౌర సేవలు, పట్టణ పాలనకు సంబంధించిన అంశాలపై RWAs ఒక సమన్వయ వేదికగా పనిచేసేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నారు. బాబ్జీ రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ హోదాల్లో సేవలందించడంతో పాటు గతంలో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. న్యాయవాదిగా, పబ్లిక్ రిలేషన్స్ విద్యావేత్తగా ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. అనేక దశాబ్దాలుగా పబ్లిక్ రిలేషన్స్ బోధించిన ఆయన ప్రస్తుతం Public Relations Voice పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. బాబ్జీ ఎన్నికతో పౌరుల భాగస్వామ్యం, జవాబు దారీతనంతో కూడిన పట్టణ పాలన, నివాసితుల పౌర సమస్యలపై సమర్థవంతమైన ప్రాతినిధ్యం మరింత బలోపేతం అవుతుందని ఫెడరేషన్ వర్గాలు భావిస్తున్నాయి.

# నేడు న్యాయం ధర్మం గెలిచిన రోజు...

## -టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్.



**అమరావతి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మూడేళ్ల క్రితం ఇదే సెప్టెంబర్ 9న తేదీన అక్రమంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గొడ్డలి పార్టీ ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా అరెస్ట్ చేయించిందని. ప్రతి తెలుగువాడి గుండె బరువెక్కిన రోజు ఇది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అధికారాన్ని చెలాయించే వ్యక్తి కాదని, చంద్రన్న మహాశక్తి. అని 5 దశాబ్దాలుగా వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి తెలుగుజాతి కోసం పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. మూడేళ్ల క్రితం గొడ్డలి పార్టీ ప్రభుత్వం అర్ధరాత్రి చంద్రబాబును అరెస్ట్ చేయించిందని నాటి ప్రభుత్వం లోపాలపై పోరాడుతున్న సమయంలో జగన్ అనే దుర్మార్గుడు అరెస్టు చేయించాడని ఆయన మండిపడ్డారు. 40 ఏళ్లుగా చంద్రబాబును దగ్గరుంచి చూస్తున్నాని ఆయన ఎంతో ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి అని అందరూ మెచ్చేలా పాలన చేసిన చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని జగన్ పై ఆయన విరుచుకుపడ్డారు. ఆనాడు మన రాష్ట్రము తో పాటు అనేక విదేశాలలో అనేక రాష్ట్రాల్లో చంద్రబాబు కోసం తెలుగుజాతి అంతా కదిలొచ్చిందని ఆయన గుర్తు చేశారు . మూడు వేల కోట్లు, రూ.30 కోట్లు అవినీతి చేశారని అన్నారు... కనీసం 30 పైసలైనా అవినీతి జరిగినట్లు జగన్ నిరూపించాలని ఆయన ఛాలెంజ్ చేశారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తుందని, న్యాయం, ధర్మానికి కట్టుబడిన వ్యక్తి చంద్రబాబు అని, చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ తప్పుడివేనని న్యాయస్థానాలు కూడా చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చాయని ఆయన తెలిపారు. జగన్ లాంటి దుర్మార్గుణ్ని, గొడ్డలిపార్టీ లాంటి దుర్మార్గపు పార్టీ రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేశారని ఆయన గుర్తు చేశారు నేడు న్యాయం, ధర్మం గెలిచిన రోజు అని పాతర్లరమేష్ అన్నారు.

# ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం కొత్త నిబంధనలు

- కౌన్సిలర్ తో సంతకం చేయించుకుని రావాలని చెబుతున్న ఆర్ఐ



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్న వేళ ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం కొత్త నిబంధనలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న జగ్గయ్యపేట తాసిల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్. ఒంటరి మహిళ పింఛన్ దరఖాస్తు చేసుకోవాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోర్టు ద్వారా పొందిన విడాకులు/ పెళ్లి కాలేదని ధృవీకరణ పత్రం మరియు తాసిల్దార్ కార్యాలయం నుండి భర్త వదిలివేసి ఒంటరిగా నివసిస్తున్నట్టు సర్టిఫికెట్ అవసరమని సచివాలయ వర్గాలు తెలియజేస్తున్నాయి. కానీ అనివార్య కారణాలు, మనస్పర్ధలు కారణంగా భర్తలను వదిలేసి ఒంటరిగా నివసిస్తున్న మహిళలకు తాసిల్దార్ కార్యాలయం నుండి ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం వీఆర్వో స్థానికంగా ఎంక్వయిరీ చేసి పంచనామా రిపోర్ట్ రాసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి పంపించగా కౌన్సిలర్ తో సంతకం చేయించుకొని రావాలని, ఫలానా కౌన్సిలర్ తో సంతకం చేయించుకొని వస్తే నీకు నేను సంతకం పెట్టనని ఒంటరి మహిళలను రెవిన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నాడు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించిన వీఆర్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల కంటే కౌన్సిలర్ సంతకం ఏ విధంగా గొప్పదో? రాజ్యాగం లోని ఏ నిబంధన ప్రకారం కౌన్సిలర్ సంతకం అవసరమో? స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలియజేయాల్సి ఉంది దీనిపై వివరణ కోసం ఉన్నతాధికారులకు ఫోన్ చేస్తే మీడియా ఫోన్లకు స్పందించడం లేదు. దీనిపై కూటమి నాయకులు చొరవ తీసుకొని తాసిల్దార్ కార్యాలయం నుండి ఒంటరి మహిళా సర్టిఫికెట్లు త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# టీటీడీ చారిత్రాత్మక నిర్ణయంపై ఎంప్లాయీస్ బ్యాంక్ పాలకవర్గం హర్షం



**తిరుపతి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో విధులు నిర్వర్తిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ అనంతరం కూడా 'ఎంప్లాయీస్ హెల్త్ ఫండ్' (ఈహెచ్‌ఎఫ్) పథకం ద్వారా నగదు రహిత వైద్య చికిత్స సదుపాయం కల్పిస్తూ టీటీడీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయంపై టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంక్ అధ్యక్షుడు గంగా రాజ కుమార్, ఉపాధ్యక్షురాలు టి. హేమసుధ, కోశాధికారి డాక్టర్ దొరై రాజ్, డైరెక్టర్లు టి. మహేష్, ఎ. మునివెంకట్ రెడ్డి, కిషోర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.సీపీఎస్ ఉద్యోగులు, వారి ఆధారిత కుటుంబ సభ్యులకు ఓపీఎస్ పెన్షనర్లతో సమానంగా రిటైర్మెంట్ అనంతరం కూడా ఈహెచ్‌ఎఫ్ పథకం ద్వారా క్యాష్‌లెస్ వైద్య చికిత్స సదుపాయం వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా టీటీడీలో పనిచేస్తున్న దాదాపు 2,000 మంది సీపీఎస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ తర్వాత కూడా వైద్య భద్రత లభించనుందని తెలిపారు. ఉద్యోగుల భవిష్యత్తు ఆరోగ్య భద్రతకు ఈ నిర్ణయం ఎంతో భరోసానిస్తుందని, సీపీఎస్ ఉద్యోగులకు ఇది పెద్ద ఉపశమనమని అన్నారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, టీటీడీ పాలక మండలి సభ్యులు, ఈఓ ఎం. రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓలు శరత్, పి. గోపీనాథ్, ఆరోగ్య శాఖ అధికారులు, సంక్షేమ అధికారికి ఉద్యోగుల తరఫున, సమస్త ఉద్యోగ సంఘాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్యోగుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత కోసం టీటీడీ యాజమాన్యం తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు ఆదర్శప్రాయమని, ఈ చొరవకు ఉద్యోగులంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంక్ ప్రెసిడెంట్ గంగా రాజ కుమార్, పాలకవర్గం పేర్కొన్నారు.

# నిజం గెలిచింది.. న్యాయం, ధర్మం విజయం సాధించాయి

## - 53 కొవ్వొత్తులతో చంద్రబాబుకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య విలువలు, న్యాయం, ధర్మం ఎప్పటికీ గెలుస్తూనే ఉంటాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన "నిజం గెలిచింది" కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని కొవ్వొత్తి చేతపట్టి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపారు. మూడేళ్ల క్రితం ఇదే రోజున అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిందని ఆయన గుర్తుచేశారు. ఆ సమయంలో తెలుగుజాతి మొత్తం చంద్రబాబు నాయుడుకు అండగా నిలిచి "నిజం గెలవాలి" అంటూ 53 రోజులపాటు సంఘీభావం తెలిపిందన్నారు.నాటి చీకటి రోజులను స్మరించుకుంటూ 53 కొవ్వొత్తులను వెలిగించి "నిజం గెలిచింది.. ధర్మం గెలిచింది" అంటూ నినాదాలు చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సత్యం, న్యాయం చివరికి విజయం సాధిస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించే పరిణామమే దీనికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు చూపిన ఐక్యత, అచంచలమైన మద్దతు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రబాబు నాయుడుకు తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు.

# చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు.. నాటి 'రాక్షస పాలన'కు ప్రజలే చరమగీతం

## -టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్




**తిరుపతి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నాటి వైసీపీ పాలనపై టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా, రాజకీయ కక్ష సాధింపు ధోరణితో పాలన సాగిందని ఆరోపించారు.బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టు చేసి 53 రోజులపాటు జైలులో ఉంచారని గుర్తుచేశారు. రాజకీయ జీవితంలో విలువలు, ప్రజా విశ్వాసం కలిగిన నాయకుడైన చంద్రబాబును అరెస్టు చేసిన తీరును రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఖండించారని తెలిపారు.చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారని, భువనేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమానికి ప్రజలు అండగా నిలిచారని నరసింహ యాదవ్ పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఇష్టానుసారంగా కేసులు నమోదు చేసి, రాజకీయ ప్రత్యర్థులను వేధించారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, హక్కులకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వ పాలనపై విసిగిపోయిన ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి కృషి చేస్తోందన్నారు. భవిష్యత్ ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి ప్రజలు అండగా నిలవాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.

# అసత్య కేసులో చంద్రబాబును నిర్బంధించిన చీకటి రోజుకు మూడేళ్లు

- కష్టకాలంలో తెలుగుజాతి మొత్తం చంద్రబాబుకు అండగా నిలిచింది: నందం అబద్దయ్య



**మంగళగిరి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఒక అసత్య కేసులో చట్టవిరుద్ధంగా నిర్బంధించి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డా. ఎంఎస్ఎస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆ చీకటి రోజును గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారి అరెస్టు అనంతరం రాష్ట్ర ప్రజలతో పాటు దేశవిదేశాల్లోని తెలుగు వారందరూ ఆయనకు మద్దతుగా తరలివచ్చారని నాయకులు పేర్కొన్నారు. దేవుని సంకల్పం ప్రకారం చంద్రబాబు నిర్దోషిగా నిరూపించబడ్డారని, చివరికి నిజమే గెలిచిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ, "సెప్టెంబర్ 9 తెలుగు జాతి చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని చీకటి రోజు. గొడ్డలి పార్టీ రాజకీయ కక్ష సాధింపుల కోసం చంద్రబాబుపై కుట్రపన్నారు. కష్టకాలంలో చంద్రబాబుకు తెలుగుజాతి మొత్తం అండగా నిలిచింది. చంద్రబాబు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు. ఆయన చేసిన సేవలు తెలుగు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి. చివరికి నిజం గెలిచింది.. నిర్బంధం నుంచి చంద్రబాబు విడుదలయ్యారు" అని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి అరెస్టు సమయంలో ఆయనకు అండగా నిలిచిన ప్రతి ఒక్క తెలుగు వ్యక్తి అభిమానం, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనిదని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు చూపిన ఐక్యత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గోవాడ దుర్గారావు, మాదల రమేష్, గుమ్మా హరిబాబు,తోట శ్రీనుబాబు, రుద్రు శ్రీనివాసరావు, కౌతరపు శ్రీనివాసరావు,గంట దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు.. 'నిజం గెలిచింది' కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జరిగి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పెరికిడు గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అరెస్టు సమయంలో ఎదురైన పరిణామాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులు ఐక్యంగా 'నిజం గెలిచింది' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, రైతు నియోజకవర్గ అధ్యక్షుడు చింతల వెంకట శివ అప్పారావు, మాజీ జడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా రేపట్నించి బ్యాంకింగ్ సేవలకు అంతరాయం....

-- బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రేపట్నించి సమ్మె...



**గుడ్లవల్లేరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** బ్యాంకు ఖాతా దారులు తమ లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని కెనరాబ్యాంక్ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకుడు, గుడివాడ బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ చిలుముల అభయ ఆంజనేయ స్వామి హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బ్యాంక్ సమ్మె నిర్వహించబడుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సెప్టెంబర్ 12న రెండవ శనివారం, సెప్టెంబర్ 13న ఆదివారం, సెప్టెంబర్ 14న వినాయక చవితి సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉంటుందన్నారు. దీనితో సెప్టెంబర్ 11నుంచి 14వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతబడనున్నాయని చెప్పారు. కావున ఖాతాదారులు నగదు జమ, నగదు ఉపసంహరణ, చెక్కులు, ఇతర ముఖ్యమైన బ్యాంకింగ్ లావాదేవీలను సెప్టెంబర్ 10వ తేదీనేపూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ముందస్తుగా తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకుని అసౌకర్యాన్ని నివారించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

## బొమ్ములూరులో కన్నులపండువగా నంది విగ్రహ ప్రతిష్ట

-శివనామస్మరణతో మార్మోగిన సోమేశ్వరాలయం..



**గుడివాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** గుడివాడ మండలం బొమ్ములూరు గ్రామం లోని శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం నూతన నంది విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. శివాలయంలో భక్తుల దైవదర్శనం మరింత పరిపూర్ణంగా ఉండేందుకు నూతన నందీశ్వరుడిని ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించగా, దాతలు డాక్టర్ ఎల్. రాజకుమార్ దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సొంత ఖర్చులతో సుందరమైన నంది విగ్రహాన్ని విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు పాండు స్వామి, భారతుల రమణమూర్తి, ఇరంకి పవన్ శర్మ వేద మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక హోమాలు, శాస్త్రోక్త పూజలతో నంది విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట గావించారు. "నందీశ్వరాయ నమః" అనే శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు, శివభక్త బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని, నందీశ్వరుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దాతలు రాజకుమార్ దంపతుల ధర్మ కార్యానికి గ్రామస్తులు, ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లింగం జానకిరామ్ ప్రసాద్, ఈవో శిరీష, డాక్టర్ అనుదీప్, శొంఠి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ విఘ్నేశ్వర స్వామికి వెండి బిల్వపత్రమాల

-భక్తితో బహుకరించిన హైదరాబాద్ దంపతులు..



**గుడివాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :**గుడుల వాడగా పేరుగాంచిన గుడివాడలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. మెయిన్ రోడ్ లో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి హైదరాబాద్ వాస్తవ్యులు సోమిశెట్టి రంగరాజన్ -వాణి పద్మజా దంపతులు సుమారు 1 కిలో 19 గ్రాముల బరువు గల వెండి బిల్వపత్ర మాలను బహుకరించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి యార్లగడ్డ వాసు, ధర్మకర్తల మండలి చైర్మన్ సాయన రాజేష్‌ల సమక్షంలో ఈ వెండి మాలను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకం నిర్వహించి, స్వామివారికి ఆ మాలను అలంకరించారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సాసుపల్లి శారద, గొంతుపల్లి కనకదుర్గ తదితర భక్తులు పాల్గొన్నారు.

## కౌశలం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

● సెప్టెంబర్ 10న 5వ విడత ఉద్యోగ ఎంపికలు

**జి.కొండూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కౌశలం (Koushalam) ఉద్యోగ ఎంపికలలో భాగంగా నేడు అనగా సెప్టెంబర్ 10న 5వ విడత ఉద్యోగ ఎంపికలు విజయవాడ పటమట లోని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ 9 గంటలకు లో నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్ డబ్ల్యూ ఎస్)ఎం. స్వరూప రాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు నాలుగు విడతలుగా నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కౌశలం ఈ కార్యక్రమంలో Green Tech Industries India Private Limited- MTE Serbia కంపెనీ ఆధ్వర్యంలో 800 Machine Operator పోస్టులకు నిరుద్యోగ యువతను ఎంపిక చేయనున్నట్లు స్వరూప రాణి పేర్కొన్నారు. ఈ పోస్టులకు 10 వ తరగతి/ ఇంటర్మీడియట్ / డిగ్రీ / ITI ఏదైనా ట్రేడ్ / ఏదైనా డిప్లొమా / బి.టెక్ మెకానికల్ చదివి ఉండాలని తెలిపారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులనీ, 18 నుంచి 32 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. CNC యంత్ర ప్రక్రియ, జచీజ యంత్ర నిర్వహణ, జచీజ ప్రాథమిక అంశాలు, యంత్ర నిర్వహణ లో నైపుణ్యం ఉండాలని తెలిపారు. నాయుడుపేట, తిరుపతి జిల్లా ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, వేతనం రూ. 15,000 నుంచి రూ. 16,500 ఇవ్వడం జరుగు తుందని తెలియజేశారు. పై అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉద్యోగ ఎంపిక ప్రక్రియకు హాజరై తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగం పొందాలని సూచించారు.

## చిన్నారుల చిరునవ్వుల్లో దేవుడిని చూసిన ఆర్‌కె వారియర్స్

● విద్య అందరి హక్కు.. కానీ కొందరి చిన్నారులకు అది కలగానే మిగిలిపోతుంది. అలాంటి మానసిక దివ్యాంగ చిన్నారులకు అండగా నిలిచారు గుడివాడ ఆర్‌కె వారియర్స్..





**గుడివాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక చౌదరిపేటలోని శిరీష మానసిక దివ్యాంగుల ఫౌండేషన్ లో ఉన్న చిన్నారులకు మంగళవారం స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కొత్త బ్యాగులు భుజాన వేసుకుని, పుస్తకాలను చేతిలో పట్టుకున్న ఆ చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం చూసి అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్ళు చెమర్చాయి. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) మాట్లాడుతూ "మంచి ఏదో, చెడు ఏదో తెలియని ఈ చిన్నారులను చేరదీసి ఆలనా పాలనా చూస్తున్న శిరీష ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు. సమాజమే దేవాలయం, మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాం. విద్యాదానం అన్ని దానాల్లోకి గొప్పది. గుడివాడలో చదువుకోవడానికి ఇబ్బంది పడే ప్రతి ఒక్కరికీ మన వంతు సాయం చేయాలి" అని పిలుపునిచ్చారు. కొత్త బ్యాగులతో ఆ చిన్నారులు పడిన కేరింతలు, ఆ ప్రాంగణమంతా మానవత్వపు పరిమళాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, అయ్యప్ప తదితర ఆర్‌కె వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాలు పక్కన పెట్టండి.. అభివృద్ధికి చేయి కలపండి..

-ప్రతిపక్షానికి టీడీపీ నాయకుల బహిరంగ పిలుపు..



**గుడివాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలపై టీడీపీ నాయకత్వం కీలక ప్రకటన చేసింది. "గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు 100 శాతం జరుగుతాయి, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు స్పష్టం చేశారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, మహమ్మద్ రఫీ, గద్దం ప్రకాష్ దాస్ తదితరులు పాల్గొన్నారు. **ఎన్నికలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి ?..** విలీన గ్రామాల విషయంలో దాఖలైన కోర్టు కేసులు, సాంకేతిక అడ్డంకుల వల్లే ఎన్నికలు నిలిచిపోయాయని నాయకులు వివరించారు. ఈ అడ్డంకులన్నింటినీ తొలగించేందుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, న్యాయపరంగా పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. **ఎన్నికలు లేకపోతే నష్టం ఎవరికి ?..** ఎన్నికలు జరగకపోవడం వల్ల గుడివాడకు రావాల్సిన కేంద్ర, రాష్ట్ర అభివృద్ధి నిధులు, ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పాలన లేకపోవడంతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనలో జాప్యం జరుగుతోందని అన్నారు. **టీడీపీ విజ్ఞప్తి ఏమిటి ?..** "ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరి రాజకీయాలు వారు చేసుకుందాం. కానీ ఎన్నికలు జరిగే వరకు గుడివాడ అభివృద్ధి కోసం ప్రతిపక్షం సహకరించాలి" అని టీడీపీ నేతలు కోరారు. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి పట్టణ ప్రయోజనాల కోసం అందరూ ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. విలీన గ్రామాలతో కలిపి 48 వార్డులతో మున్సిపాలిటీ ఏర్పడితే పరిపాలన మరింత బలోపేతం అవుతుందని, అన్న ఎన్టీఆర్ పురిటిగడ్డ అయిన గుడివాడను అభివృద్ధి పథంలో నడిపించడమే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల సుధాకర్, పంచమర్తి శ్రీనివాసరావు, పెద్దు వీరభద్రరావు, షేక్ జానీ, పోలాసి ఉమా, సయ్యద్ జబీన్, కోడూరి ప్రభు, మల్లికా బేగం, ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకం హామీని నెరవేర్చండి

- టి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ




**అదిలాబాద్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా, ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన ఆరోగ్య పథకం హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడం విచారకరమని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టి యు డబ్ల్యూ జే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ కోరారు. బుధవారం నాడు ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి ఫంక్షన్ హాలులో జరిగిన, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆదిలాబాద్ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో ఎనిమిదేళ్లుగా జేహెచ్ఎస్ పథకం అమలుకాకపోవడంతో అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతమని విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేసారు. కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక, ఇప్పటికే వందల సంఖ్యలో జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన విచారం వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని తాము పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి ఫలితం మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా ఆరోగ్య పథకాన్ని అమలుచేసి జర్నలిస్టుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మంజూరీలో కలెక్టర్లు తిరకాసులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే అలాంటి వైఖరికి స్వస్తి పలికి కార్డులను మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జర్నలిస్టుల పట్ల వ్యవహరిస్తున్న వైఖరిని ఆయన ఖండించారు. జిల్లాలో 15మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, వారికి మంజూరు అయిన అక్రెడిటేషన్ కార్డులను లాక్కోవడం సహించరానిదన్నారు. వెంటనే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్టులపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో విచారణ జరిపించడం సహించరానిదని విరాహత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరు అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. జర్నలిజం వృత్తి పట్ల సమాజంలో విశ్వాసం సన్నగిల్లుతున్న నేటి పరిస్థితుల్లో, పవిత్రమైన మీడియా వృత్తికి పూర్వ వైభవం దక్కించేందుకు గాను నైతిక విలువలతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని ఆయన సూచించారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలో తమ సంఘం ఎంతో బలోపేతంగా ఉందని, అయితే సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జిల్లా నూతన కమిటీ చిత్తశుద్ధితో సేవలందించాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ప్రకాష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం నాయకుడు హన్మంత్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి దేవేందర్ లతో పాటు జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది జర్నలిస్టులు హాజరయ్యారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జి.కొండూరు లో 2059 కుటుంబాలకు చేరిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ



**జి కొండూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర కమిటీ మేరకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకుల సహకారంతో "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొత్తం 2246 కుటుంబాలు ఉండగా,ఇప్పటికే టీడీపీ నాయకులు,కార్యకర్తలు 2059 కుటుంబాలను ప్రత్యక్షం గా కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ,అభివృద్ధి పనులు,ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. **నిజం గెలిచింది:** చీకటి రోజులు ఎన్ని ఎదురైనా చివరికి గెలిచేది నిజమేనని,చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధంలో ఉంచిన ఘటనను గుర్తుచేసుకుం టూ టీడీపీ జి.కొండూరు మండల పార్టీ ఆధ్వర్యం లో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు జి.కొండూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు ఆదేశాలతో సెప్టెంబర్ 9న నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు,కార్యకర్తలు గత ప్రభుత్వం హయాంలో ఎదుర్కొన్న పరిస్థితులను స్మరించుకున్నారు. చీకటిని పారద్రోలే వెలుగుకు ప్రతీకగా కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచిన విజయాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, వుయ్యూరు నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్,వివిధ గ్రామాల నుంచి టీడీపీ మండల కమిటీ నాయకులు, యూనిట్,క్లస్టర్,బూతు కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుడివాడలో కృష్ణా జిల్లా రైతు సంఘం సమావేశం

-రైతు సమస్యలపై పలు కీలక తీర్మానాలు..



**గుడివాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** బుధవారం కృష్ణా జిల్లా రైతు సంఘం సమావేశం స్థానిక సుందరయ్య భవన్ లో కోసూరి శివ నాగేంద్రం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో రైతు సంఘం అఖిల భారత పూర్వ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, పూర్వ రాష్ట్ర నాయకురాలు యార్లగడ్డ జోయ, సీనియర్ ఐద్వా నాయకురాలు పి. సుమతి లకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నా శివశంకర్ హాజరై.. రైతు ఉద్యమాల స్ఫూర్తి, సంఘం అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన సూచనలు, సలహాలతో నివేదిక ఇచ్చారు. జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అజెండాను ప్రవేశపెట్టారు. వివిధ మండలాల నుంచి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాగు చేసిన వరి పంటకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని, కరువు మండలాలుగా ప్రకటించాలని, 22-ఏ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని, ORR భూములు, మచిలీపట్నం పోర్టు భూముల సమస్యలను పరిష్కరించాలని, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించి, పెంచిన ఫీడ్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేటి తరానికి ఆదర్శప్రాయం పెట్ల కామేశ్వరరావు

● క్రాంతి హై స్కూల్ 80వ జన్మదినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** నేటి తరానికి ఆదర్శప్రాయం పెట్ల కామేశ్వరరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వరరావు 80వ జన్మదినోత్సవ వేడుకలు కార్యక్రమం క్రాంతి హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వి మురళీమోహన్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి సీతారామారావు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ శ్రీ పెట్ల కామేశ్వరరావు జనవిజ్ఞాన వేదిక అభ్యుదయ భావజాలానికి అంకితమైన మహోన్నతుడు అన్నారు. జనవిజ్ఞాన వేదిక లో పనిచేస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలను ప్రజలకు చేరువ చేయాలని మూఢనమ్మకాలను ప్రజల నుండి దూరం చేయాలని నిరంతరం కృషి చేస్తున్న మహనీయులు అన్నారు. బోయి రవి జనవిజ్ఞాన వేదిక - రాష్ట్ర కార్యదర్శి వెలగా శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పెట్ల కామేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## పెడన మండలంలో తొమ్మిదవ జాతీయ పోషన్ మహా కార్యక్రమం..



**పెడన,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెడన మండలంచెన్నూరు నందమూరు పంచాయతీలో బుధవారం 9వ జాతీయ పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ లు గోపి వెంకటేశ్వరమ్మ పిట్ల కల్పవల్లి అధ్యక్షతన ఈ కార్యక్రమా లు నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 9వ తారీకు నుంచి వచ్చేనెల 10 వ తారీకు వరకు జరుగుతుంది. నెలరోజుల పాటు పోషకాహారం ఆరోగ్యం బాలల అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నారు . ఈ కార్యక్రమంలో ఏ ఎం సి సభ్యులు కంచర్లపల్లి సుచరిత అంజనదేవి ఇందిరా వెంకట నాగ దుర్గ గాయత్రి అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి గీత కుమారి సుజాత విజయలక్ష్మి రజని ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు గర్భవతులు బాలింతలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు....

## లింగారెడ్డి పాలెం మరియు మందపాకల గ్రామల లోపొలం పిలుస్తుంది

● మరియు సూపర్ ఎల్నినో కార్యక్రమం పై అవగాహన సదస్సు ● సహాయ వ్యవసాయ సంచాలకులు జె . ఎస్.జయప్రద



**కోడూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** లింగారెడ్డి పాలెం, మరియు మందపాకల గ్రామల లో పొలం పిలుస్తుంది మరియు ఎలి న్నోవాకార్యక్రమం పై అవగాహన సదస్సునిర్వహించారు .ఖరీఫ్-2026 కు సంబంధించి ఇ -పంట మరియు ఇ -కేవైసీ నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 15 లోపు రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలని,వ-పంట మరియు ఇ -కేవైసీ నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకములలో అర్హత పొందుతారని సహాయ వ్యవసాయ సంచాలకులు జె .ఎస్ . జయప్రద తెలియజేశారు. ఈ కార్యక్రమం లోమండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ రాజేష్, ఎస్. మనిషా, జడ్.బి.ఎన్.ఎఫ్ రూతు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎం.పి.సుభాషిణి ని సన్మానించిన బీబీఏ కార్యవర్గం





**విజయవాడ లీగల్, సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** నాటి తరం రాజకీయ నాయకులు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయులని బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పార్లమెంట్ మాజీ సభ్యురాలు ( కాన్పూర్ ) సుభాషిని ని బెజవాడ బారసోసియేషన్లో బుధవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీబీఏ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో సుభాష్ చంద్రబోస్ మిలిటరీ విభాగంలో మహిళా దళానికి నాయకత్వం వహించిన కెప్టెన్ లక్ష్మీ సెహగల్ కుమార్తె సుభాషిని అనే తెలియజేశారు. పెద్దల అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలకు ఎదిగినటువంటి సుభాషిని అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలు రాయి గంగాభవాని బి బి ఏ కార్యవర్గ సభ్యులు ఒలిబోయిన కిరణ్ కుమార్, కే ఇందిరా ఎస్ఎం శెట్టి ఉషా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## ఫేక్ మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా,వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు, ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలు,దుష్ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పల్ల రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి ఈ మేరకు తెలంగాణ డీజీపీకి మహేష్ మురళీధర్ భగవత్ కి బీఆర్ఎస్ శాసనసభాపక్షం తరఫున ఫిర్యాదు అందజేశారు. రెండు రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి,దురుసు ప్రవర్తన ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కావాలనే ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫేక్/ఏఐ జనరేటెడ్ చిత్రాలను నిజమైనవిగా చూపిస్తూ ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడంతో పాటు ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ శాసనసభా పక్షం పేర్కొంది. సైబర్ క్రైమ్ విభాగం వెంటనే ఫేక్,మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలు పోస్టులను గుర్తించి దర్యాప్తు చేయాలి. వాటిని రూపొందించి అప్‌లోడ్ చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించాలి. చిత్రాలపై సాంకేతిక ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించాలి. సైబర్ క్రైమ్, పరువునష్టం,తప్పుడు సమాచార ప్రచారం తదితర వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. సంబంధిత డిజిటల్ ఆధారాలు,



అకౌంట్ వివరాలు,టైమ్‌స్టాంప్‌లు,మెటాడేటాను భద్రపరచాలి. తప్పుడు మార్ఫింగ్ కంటెంట్ వ్యాప్తిని అడ్డుకుని ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలి. రాజకీయ భేదాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై కల్పిత డిజిటల్ కంటెంట్‌ను తయారు చేసి ప్రచారం చేయడం సమర్థనీయం కాదని బీఆర్ఎస్ శాసనసభాపక్షం స్పష్టం చేసింది. అలాగే అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో పోలీసుల వైఖరిపై, అలాగే సంబంధిత కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాతంగా,అత్యవసరంగా దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.

## సమాచార శాఖలో మట్టి గణపతుల పంపిణీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ గాను మట్టి వినాయకుడిని పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడు తూ, పండుగలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాద్యతాయు తంగా జరుపుకోవాలని అన్నారు. జల వనరుల పరిరక్షణ కాలుష్య నివారణకు కేవలం మట్టి గణపతి మాత్రమే పూజించాలని పేర్కొన్నారు. ఈ ఉచిత గణపతి ప్రతిమల కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని తక్షణమే అరెస్టు చేయాలి : బిఆర్ఎస్ నాయకులు.



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** బీఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని తక్షణం అరెస్టు చేయాలని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో సి ఐ స్వామి గౌడ్ కి కేసు పెట్టాలానీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి. చైతన్య యాదవ్,ఎం. అశోక్,ఏ. సంతోష్ యాదవ్,హుడిగి మహేష్ ,పవన్,రాధా రెడ్డి,నర్సింగ్ గౌడ్, శేఖర్,కే. నాగరాజ్,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీవో 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలి

**●3,797 మంది వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి: వీఆర్ఏ జేఏసీ**

**కూకట్‌పల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** జీవో నంబర్ 81, 85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వీఆర్ఏ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 3,797 మంది వీఆర్ఏ వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని కోరింది. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 81, 85 ప్రకారం అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని జేఏసీ నాయకులు తెలిపారు. దీర్ఘకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలను



ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏల సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగాలు కల్పించాలి అని జేఏసీ స్పష్టం చేసింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు భరత్, చెన్నపురి హరీష్, మన్నే సాగర్, నర్సింహులు, యాదవ్, శ్రీకాంత్, బండారి మహేష్, సంగమేశ్వర్, వెంకటేష్, ఇమాంపాషా, కుమార్, ఆర్ కృష్ణాయ ,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలిసింది తెలుగు తమ్ముళ్లు కొవ్వొత్తుల ప్రదర్శన



**విస్సన్నపేట,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి కార్యాలయంలో 2023 ఆగస్టు 9వ తేదీన నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను అరెస్ట్ చేయటం చరిత్రలో మరిచిపోలేని చీకటి రోజు అని అన్నారు కోర్టులో నిజం గెలిచిందని కేసులు న్యాయ పరిశీలనలో నిలబడలేకపోయాయని నిజం గెలిచిందన్నారు. 53 రోజులు జైల్ లో ఉంచినందుకు గాను 53 కొవ్వొత్తులు వెలిగించామన్నారు. మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైబరాబాద్ పోలీస్ సొసైటీ ఎన్నికల్లో ట్రెజరర్ గా కానిస్టేబుల్ నవీన్.



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో బుధవారం జరిగిన సొసైటీ ఎన్నికల్లో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నుండి ట్రెజరర్ గా కానిస్టేబుల్ నవీన్ ఎన్నికయ్యారు. దీనితో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు సైబరాబాద్ పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనతో పాటు గెలుపొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో సత్సంగం - భజన



**మచిలీపట్నం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం రాత్రి సత్సంగం భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని భజనలు సత్సంగంలో పాల్గొన్నారు. అనంతరం మహిళల కోసం లక్కీ డిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డిప్‌లో యశోద విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలను లక్కీ డిప్ విజేత యశోదకు సుభాషిణి చేతుల మీదుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం వెంకట్రావు అయ్యప్ప ప్రశాంత్ ఆంజనేయులు సుభాషిణి ఆలయ పూజారి శ్రీ శేష తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అనాధలకు ఉచిత అల్పాహారం పంపిణీ చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**హైదరాబాద్ ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యాదవ ముద్దుబిడ్డ రాజ్య సభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, హైదరాబాద్ మహాత్మా గాంధీ హాస్పిటల్ లో వృద్ధులకు, అనాధలకు 50 మందికి టిఫిన్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అనిల్ యాదవ్ నివాసంలో కేక్ కట్ చేసి, సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహ యాదవ్, సర్పంచుల సంఘం పోరం అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, డాక్టర్ రాజేష్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

**–పోస్కో, రోడ్డు భద్రత, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించిన రూరల్ డిసిపి బి.లక్ష్మీనారాయణ**

**జి.కొండూరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, పోక్సో ,రోడ్డు భద్రత, కెరీర్ గైడెన్స్‌పై రూరల్ డిసిపి బి.లక్ష్మీనారాయణ(ఐపీఎస్) బుధవారం అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల గురించి, ముఖ్యంగా అమాయక ప్రజలను, యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న టాస్క్ ఆధారిత సైబర్ మోసాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆన్‌లైన్ టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు వస్తాయి, సులభమైన టాస్క్‌లు పూర్తి చేసి రోజుకు వేలల్లో సంపాదించండి అంటూ టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే సందేశాలను నమ్మి చాలామంది లక్షలాది రూపాయలు కోల్పోతున్నారని హెచ్చరించారు. సైబర్ నేరాల ద్వారా జరుగుతున్న ఆర్థిక నష్టాల తీవ్రతను వివరిస్తూ, అటువంటి మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని,లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా ద్వారా ఆడపిల్లలపై జరుగుతున్న నేరాల గురించి డిసిపి ప్రత్యేకంగా హెచ్చరించారు. అపరిచితులతో స్నేహాలు, చాటింగ్, తమ ఫోటోలు / వీడియోలు షేర్ చేయడం వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదని, అటువంటి వాటి ద్వారా బ్లాక్‌మెయిల్ ముఠాల ఉచ్చులో పడే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగం ద్వారా విద్యార్థులు చదువు, సమయం, ఏకాగ్రత అన్నీ కోల్పోతున్నారని,దీని వల్ల వారి భవిష్యత్తుకే నష్టం జరుగుతున్నదని తెలిపారు. అలాగే పోస్కో చట్టం



గురించి వివరిస్తూ, మైనర్ బాలబాలికలపై జరిగే ఎటువంటి లైంగిక వేధింపులనైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని, నేరస్థులకు అత్యున్నత శిక్షలు విధించే అవకాశం ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల గురించి కూడా మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, అతివేగంగా వాహనం నడపకపోవడం, మైనర్లు వాహనం నడపకపోవడం వంటి రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ ఇస్తూ డిసిపి గారు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో జీవించి, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాల ని ప్రేరణ ఇచ్చారు. ఎటువంటి చెడు ప్రలోభాలకు లోను కాకుండా, తమ కెరీర్‌పై దృష్టి పెట్టి, జిల్లా కలెక్టర్లు, ఐపీఎస్



ఆఫీసర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సానుకూల ఆలోచన ప్రతిరోజూ డైరీ రాయడం, న్యూస్ పేపర్ చదవడం వంటి మంచి లక్షణాలను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు గురుకుల పాఠశాలల ద్వారా కల్పిస్తున్న ఉచిత విద్య, భోజనం, వసతి వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, తల్లిదండ్రుల కష్టార్జితా నికి, గురువుల మార్గదర్శకత్వానికి తగిన విధం గా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు ఎస్సై కె.సతీష్ కుమార్ , పోలీస్ సిబ్బందితో పాటు గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, అధ్యాపకులు 400 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది...!

**మైలవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన టీడీపి శ్రేణులు**



**మైలవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని సెప్టెంబర్ 9న అక్రమ అరెస్ట్ చేసి నేటికీ 3 సంవత్సరములు గడిచిన సందర్భంగా చేపట్టిన నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తు ల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కక్షపూరిత రాజకీయాలు, విధ్వంసపు పాలన చేస్తూ అక్రమ అరెస్టు చేసినా, చివరికి నిజం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం తెలుగు యువత పాల్గొన్నారు.

## నిజాయితీని నిర్బంధించవచ్చు... కానీ నిజాన్ని ఎవరూ బంధించలేరు ".... 'నిజం గెలిచింది'..

**–టీడీపీ నేతలు చింతల వెంకట సీతారామయ్య, బీసీ నేత గజ్జి కృష్ణ మూర్తి యాదవ్..**

**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** మన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో "నిజం గెలిసింది – ధర్మం గెలిసింది " కార్యక్రమం బుధవారం ఎన్ టీ ఆర్ సర్కిల్ వద్ద నారా చంద్రబాబు నాయు డు గారిని 53 రోజులు అక్రమంగా నిర్బంధించి న కారణం గా 53 దీపాలు వెలిగించి సంఘీ భావం తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,ఈ కొవ్వు తుల తో సం ఘీ భావం తెలిపిన ఆత్మీయ సోదరసోదరీమణులకు హృదయపూర్వకనమస్కారాలు తెలిపిన పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య మాజీ జెడ్ పిటిసి గజ్జి కృష్ణ మూర్తి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. ఆధారాలు లేని ఆరోపణలతో, 73 ఏళ్ల నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడు ని నంద్యాలలో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారు. సొంత వివాహ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకోనివ్వకుండా, 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. ఇది ఒక వ్యక్తిపై జరిగిన అన్యాయం కాదు ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి అన్నారు. ఆయన అరెస్టుతో బయటపడింది నేరం కాదు... ఆయన చేసిన సేవల చరిత్ర. సాధారణంగా అరెస్టుతో ఆరోపణలే చర్చకు వస్తాయి. కానీ చంద్రబాబు గారి విషయంలో ప్రపంచం చర్చించింది కేసులను కాదు ఈ నేల కోసం ఆయన చేసిన కృషిని. హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలిపిన దూరదృష్టి, అమరావతి రాజధాని నిర్మాణ సంకల్పం, ఏపీ ఎస్ఎస్డిసి ద్వారా 21 లక్షల మంది యువతకు అందించిన నైపుణ్య శిక్షణ --- ఇవన్నీ ప్రజల నోళ్లలో నానాయి. ఆయన దూరదృష్టితో ఎదిగిన వేలాది మంది ఐటీ యువత హైదరాబాద్ గచ్చిబౌలిలో కృతజ్ఞత సభ నిర్వహించగా, లండన్ నుంచి అమెరికా వరకు 70కి పైగా దేశాల్లో



తెలుగువారు ఇష్టంద్విత సీబీన్ అంటూ గళమెత్తారు. తండ్రి అరెస్టు వార్త విని కొడుకుగా నారా లోకేష్ రోడ్డుపైనే ఒంటరిగా బైఠాయించిన దృశ్యం తెలుగు జాతి హృదయాన్ని కదిలించింది. అదే సమయంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించడం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏర్పడిన బలమైన కూటమికి పునాది వేసింది..

**"అణచివేత తాత్కాలికం... ప్రజల తీర్పు శాశ్వతం." జగ్గయ్యపేట నియోజకవర్గ పోరాటం --- చిరస్మరణీయం..** ఆ 53 రోజులూ మన జగ్గయ్యపేట నియోజకవర్గం రాష్ట్రానికే ఉద్యమ జ్యోతిగా నిలిచింది. పోలీసు నిర్బంధాలకు భయపడకుండా మన శ్రేణులు, అక్కచెల్లెమ్మలు, రైతులు, యువత చేసిన ర్యాలీలు, దీక్షలు, ధర్నాలు మన జీవితాంతం గుండెల్లో పదిలంగా ఉంటాయి. జైలు నుంచి విడుదలైన తర్వాత చంద్రబాబు అన్న మాటలు ఈరోజుకీ మార్మోగుతున్నాయి, మీరంతా రోడ్లపైకి వచ్చి నాకోసం ప్రార్థించారు... ఆ అభిమానాన్ని నేను జీవితాంతం మర్చిపోలేనుఅన్నారు, చివరికి నిజం గెలిచింది కాలమే ప్రతి కుట్రకు సమాధానం చెప్పింది. ఆధారాలు లేకపోవడంతో సీఐడీ ముగింపు నివేదిక దాఖలు చేయగా, విజయవాడ ఏసీబీ కోర్టు కేసును మూసివేసింది. ఈడీ కూడా ఆయనకు ఎలాంటి పాత్ర లేదని తేల్చింది. న్యాయస్థానాల్లో కడిగిన ముత్యంలా నిలిచిన మన నాయకుడికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అందించారు. అధికారం అబద్ధానికి బలం ఇవ్వవచ్చు... కానీ నిజాన్ని ఓడించే శక్తి ఏ అధికారానికీ లేదు అన్నారు,

**53 క్యాండిల్స్ --- 53 రోజుల పోరాటానికి సాక్ష్యం..** ఆనాటి నిర్బంధానికి గుర్తుగా, ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా బుధవారం సాయంత్రం పెనుగంచిప్రోలు ఎన్ టీ ఆర్ సర్కిల్ వద్ద 53 క్యాండిల్స్ వెలిగించి ప్రజాస్వామ్య విజయాన్ని చాటారు, వెలిగించే ప్రతి క్యాండిల్ ఒక జ్ఞాపకం కాదు --- నిజం ఎప్పటికీ ఓడిపోదన్న మన విశ్వాసానికి వెలుగు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసి నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకట నారాయణ దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరరావు టీడీపీ అధికార ప్రతినిధి నలమోలు రామ ప్రసాద్ తెలుగు యువత నాయకులు మాదినేని వెంకట్రావ్, లగడపాటి వినయ్ బీసీ సెల్ నాయకులు కొలిపాక బ్రాహ్మం దేవరాశెట్టి రాంబాబు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వర రావు నూతల పాటి కృష్ణ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు నల్లపునేని కొండ మహమ్మద్ అజాద్ బొల్లం లింగయ్య సముద్రాల రామారావు చింతల పాండవులు బాడిశా చిన్న మీరయ్య చేని కొండలు కంభం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు --- న్యాయం, ధర్మం గెలిచింది!

● వైసీపీ కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలే చరమగీతం పాడారు ● పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** విజయవాడ, మల్లిఖార్జునపేట పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తూమాట్లాడుతున్న జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న వైసీపీ అధినేత పై నిప్పులు చెరిగారు.నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ నాటి దుర్మార్గమైన రాజకీయ కక్షసాధింపు చర్యలను ప్రజలు మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి, ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించేలా అప్పటి వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేశారు. కానీ చంద్రబాబు పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మాత్రం జైలు గోడలు ఆపలేకపోయాయని అన్నారు.చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. ఇది చంద్రబాబు పట్ల ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కంటే అక్రమ కేసులకు, ప్రజా పాలన కంటే కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.అవినీతికి అవార్డులు ఇచ్చే పరిస్థితి వస్తే జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అంటూ బుద్ధా వెంకన్న ఘాటుగా విమర్శించారు.అక్రమ అరెస్టులు, కక్షసాధింపు రాజకీయాలు, రాక్షస పాలనకు ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని, వైసీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. చంద్రబాబు నాయుడు జైలులో ఉన్న కష్టకాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధైర్యంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారని గుర్తుచేశారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ గారు వేసిన అడుగు టీడీపీ--జనసేన--బీజేపీ కూటమికి బలమైన పునాది వేసిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రజల ముందుకు వెళ్లి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాయని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూటమి పోరాడిందని అన్నారు. న్యాయం గెలిచింది... ధర్మం గెలిచింది... ప్రజాస్వామ్యం గెలిచింది. వైసీపీ రాజకీయంగా అడ్రస్ గల్లంతైంది అని బుద్ధా వెంకన్న వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నామని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ, తల్లికి వందనం, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం ఎయిర్‌పోర్టు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , బీజేపీ నాయకత్వం ఇచ్చే ఆదేశాల మేరకు కూటమి నాయకులు సమన్వయంతో నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.చంద్రబాబు ని ఎంతగా అణగదొక్కాలని ప్రయత్నించినా అంతకంటే రెట్టింపు ప్రజాభిమానంతో ఆయన తిరిగి అధికారంలోకి వచ్చారని, నిజాన్ని ఎవరూ శాశ్వతంగా జైలులో పెట్టలేరని, ధర్మాన్ని ఎవరూ ఓడించలేరని బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, క్లస్టర్ ఆలుగండ్ల సుబ్బారెడ్డి, మాజీ కార్పొరేటర్ చందన సురేష్ (మావ ) పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

● భక్తుల భద్రతకు 5,500 మంది సిబ్బంది...గరుడసేవకు భారీ ఏర్పాట్లు ● తొలిసారిగా భక్తులకు రూ.2 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ● లడ్డూల తయారీకి 400 మంది అదనపు సిబ్బంది



**తిరుమల,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమల అన్నమయ్య భవన్‌లో జరిగిన టీటీడీ పాలక మండలి సమావేశం అనంతరం ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు.సెప్టెంబరు 15 నుంచి 23 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 14న సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహించనున్నారు. అదే రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అనంతరం రాత్రి 9 గంటలకు పెద్దశేష వాహన సేవలో సీఎం పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.రిలయన్స్ సంస్థ విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను సెప్టెంబరు 16న సీఎం ప్రారంభించనున్నారు. 2027 సంవత్సరానికి సంబంధించిన టీటీడీ క్యాలెండర్లు, డైరీలను కూడా అదే కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు. గరుడసేవకు గతేడాదితో పోలిస్తే 15--20 శాతం అదనంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేసింది. భక్తుల భద్రత కోసం 3,000 మంది పోలీసులు, 2,500 మంది టీటీడీ నిఘా, భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు 3,300 మంది సిబ్బందిని నియమిస్తున్నారు. ప్రతిరోజూ 10 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచనున్నారు. గరుడసేవ రోజున గతేడాది 6.13 లక్షల మందికి అన్నప్రసాదం అందించగా, ఈసారి 9.30 లక్షల మందికి అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, తిరుమలలో సహజ మరణం సంభవించిన భక్తులకు తొలిసారిగా రూ.2 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ అందించే పథకానికి టీటీడీ నిర్ణయం తీసుకుంది. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అందించే బీమాను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నారు.అన్నప్రసాద కేంద్రాలు, క్యాంటీన్లు, హోటళ్ల నుంచి వచ్చే ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారీకి రూ.2.80 కోట్లతో ప్లాంట్ నిర్వహణను జిపిఎస్ బబుల్స్ కు అప్పగించేందుకు ఆమోదం తెలిపారు. లడ్డూల తయారీని వేగవంతం చేసేందుకు 400 మంది అదనపు అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపనున్నారు. అలాగే 48 మంది ఉద్యోగుల వేతనాల పెంపునకు నిర్ణయం తీసుకున్నారు. నారాయణవనం, చెన్నై ఆలయాల్లో బంగారు తాపడం పనులకు కూడా పాలక మండలి ఆమోదం తెలిపింది. తెలుగు, సంస్కృత అకాడమీకి తిరుపతిలో కేటాయించిన భవనం లైసెన్సును మరో మూడేళ్లు పొడిగించేందుకు నిర్ణయించారు. బ్రహ్మోత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు టీటీడీ, పోలీసు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు.ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, వనపాక లక్ష్మి ,భాను ప్రకాష్ రెడ్డి, జేఈవోలు డా.ఎ.శరత్, ప్రభల గోపినాథ్, సివిఎస్వో కే వి మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హోటళ్లపై ముమ్మర తనిఖీలు

● పరిశుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్లపై జరిమానాలు -- నోటీసులు జారీ







**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ప్రజారోగ్య విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేటీ రోడ్డు, బీఆర్‌పీ రోడ్డు,ప్రాంతాల్లో గల పలు హోటళ్లను, మరియు గవర్నర్‌పేటలో గల హోటల్ శ్రీనివాస్, చింతల వారి భోజనం, అయితే బిర్యానీ లలో అధికారులు తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా మినర్వా హోటల్, వెజిట్రీట్ హోటల్, మదీనా హోటల్ తదితర హోటళ్లను పరిశీలించగా, కిచెన్ గదుల్లో టైల్స్ లేకపోవడం, గోడలు మరియు ఇతర ప్రదేశాల్లో బూజు ఏర్పడటం, అపరిశుభ్రమైన వాతావరణం నెలకొని ఉండటం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. అదేవిధంగా నాణ్యమైన తాగునీటిని వినియోగించకపోవడం, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార తయారీ మరియు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని హోటల్ యాజమాన్యాలపై అధికారులు చర్యలు చేపట్టారు. హోటల్ శ్రీనివాసకు రూ.2,000, చింతల వారి భోజనంకు రూ.2,000, ఐతే బిర్యానీకి రూ.2,000 చొప్పున జరిమానాలు విధించారు. దీంతో మొత్తం రూ.6,000 జరిమానాలు వసూలు చేశారు. జాతర్ మండి హోటల్‌ను తనిఖీ చేయగా నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.తనిఖీల్లో లోపాలు గుర్తించిన మరో రెండు హోటళ్ల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న హోటల్ యాజమాన్యాలు నిర్ణీత గడువులోగా గుర్తించిన లోపాలను పూర్తిస్థాయిలో సరిదిద్దుకొని, పరిశుభ్రత, ప్రజారోగ్యం మరియు ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా లోపాలను సరిచేయని హోటల్ యాజమాన్యాలపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైతే ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. ఈ తనిఖీలలో శానిటరీ సూపర్‌వైజర్లు డి. సోమరాజు, సలీం అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కోట గోపయ్య, వార్డ్ సెక్రటరీ రాహుల్‌తో పాటు ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసిటీలో "సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ వే" విస్తరణ రోడ్డు ప్రారంభం






**శ్రీసిటీ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** వాహనాల రాకపోకల నిమిత్తం శ్రీసిటీలో పానాసోనిక్ కంపెనీ కూడలి నుంచి సోలుమ్ ఇండియా పరిశ్రమ వరకు ఒక కిలోమీటరు నూతనంగా నిర్మించిన సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ వే విస్తరణ రోడ్డును శ్రీసిటీ డీఎస్పీ బి వి శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు శ్రీసిటీ అధికారులు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ రహదారి విస్తరణతో వాహనాల రాకపోకలు మరింత సాఫీగా, అంతరాయం లేకుండా సాగేందుకు వీలుకలుగుతుంది. అలాగే, ఈ మార్గంలో వున్న పరిశ్రమలు, ఇతర అవసరాలకు మెరుగైన రాకపోకల సదుపాయం అందుబాటులోకి వస్తుంది. ఈ విస్తరణ ద్వారా శ్రీసిటీలోని ఉద్యోగులు, సరకు రవాణా వాహనాలు, వాణిజ్య వాహనాల రాకపోకలు మరింత సమర్థవంతంగా జరిగేందుకు దోహదపడుతుంది. దీనిపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, శ్రీసిటీలో పెరుగుతున్న పారిశ్రామిక, వ్యాపార కార్యకలాపాలకు అనుగుణంగా అంతర్గత రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రపంచస్థాయి మౌళిక సదుపాయాలను అందించడంలో భాగంగానే ఈ రహదారి విస్తరణ చేపట్టాం అన్నారు. కంపెనీలు, ఉద్యోగులు, ఇతర భాగస్వాములకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సదుపాయాలను అందించేందుకు మౌళిక వసతులను నిరంతరం అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** సామాజిక సేవ మరియు ప్రజారోగ్య పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ బుధవారం 1 టౌన్ లోని షేక్ రాజా హాస్పిటల్ లో టీబీ (టి బి ) రోగులకు పౌష్టికాహార కిట్లను విజయవంతంగా పంపిణీ చేసింది. భారత ప్రభుత్వ చొరవైన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కు మద్దతుగా క్లబ్ చేపట్టిన "ప్రాజెక్ట్ బల పోషణ" లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.టీబీ రోగులు త్వరగా కోలుకోవడంలో సరైన పౌష్టికాహారం ఎంత ముఖ్యమో గుర్తించిన రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ, వారికి నిరంతర మద్దతును ప్రకటించింది. ఇందులో భాగంగా, షేక్ రాజా హాస్పిటల్ లోని రోగులకు జూన్ 2027 వరకు ప్రతి నెలా ఈ పౌష్టికాహార కిట్లను ఉచితంగా అందిస్తామని క్లబ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు.షేక్ రాజా హాస్పిటల్ టీబీ విభాగశీ సిబ్బంది సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఫ్రాన్సిస్, సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్వైజర్ జోసెఫ్ తంబీ, టీబీ హెల్త్ విజిటర్ లలిత కుమారి, మరియు రమీజ ఈ పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నాయకత్వ బృందం విజయవంతంగా నిర్వహించింది. ఇందులో రోటేరియన్ రవి ప్రకాష్ సోమయాజుల (ప్రెసిడెంట్), రోటేరియన్ రామ కృష్ణ ఉప్పలపాటి (సెక్రటరీ), రోటేరియన్ భాను ప్రకాష్ గుగ్గిలం (ట్రెజరర్).తదితరులు పాల్గొన్నారు. సమాజంలోని పేద వర్గాలకు అండగా నిలుస్తూ, ప్రజారోగ్య రంగానికి తమ వంతు సహాయం అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు తెలిపారు.

# నిజమైన యస్సీ యస్టీ లకు న్యాయం జరగాలి

● యస్టీ యస్సీ హక్కుల చట్టం అమలు జరపాలి



**చెరుకుపల్లి మండలం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** యస్టీ యస్సీ హక్కుల సంక్షేమ సంఘం సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యస్టీ యస్సీ హక్కుల పరిరక్షణ కోసం బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి మెమోరాండం సమర్పించారు.1936 బ్రిటిష్ చట్టం ప్రకారం మరియు 1950 మన ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న చట్టం ప్రకారం హిందూ మతాన్ని ఆచరించే వారు మాత్రమే ఎస్టీ ఎస్సీలుగా పరిగణింపబడతారని ఎవరైతే క్రైస్తవ మతం స్వీకరిస్తారో వారు బీసీ సీ కోటాలో రిజర్వేషన్ పొందుతారని మన చట్టాలు చెబుతున్నాయి. భారత రాజ్యాంగం ఉన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాలు మన జిల్లాలో గాని మన ప్రభుత్వాలు గాని అమలు పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ అభ్యర్థన స్వీకరించి పేదలై హిందువులుగా చిన్నచిన్న గుడిసెలలో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నిజమైన ఎస్టీ ఎస్సీలకు న్యాయం చేకూరాలని కలెక్టర్ ఆఫీసు దాకా ర్యాలీ నిర్వహిస్తూ వారికి మెమోరాండం సమర్పించారు.కలెక్టర్ అనుకూలంగా స్పందించి తప్పనిసరిగా న్యాయం చేసి ఎస్సీ ఎస్టీ హక్కుల చట్టాన్ని అమలుపరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు, చిల్లా సత్యనారాయణ, మోదడుగు సూరిబాబు, దండుప్రోలు వెంకట్రావు, తులసి రాజేష్, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ఎస్టీ, ఎస్సీ మత్స్యకార అర్చకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహణ





**ఏలూరు జిల్లా నూజివీడు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడులోని ట్రిబుల్ ఐటీ నూజివీడులో జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, ఒత్తిడి మరియు భావోద్వేగ సమస్యలను గుర్తించడం, అవసరమైన సమయంలో మానసిక వైద్య సహాయం పొందడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ మానసిక సమస్యలను దాచుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా మానసిక ఆరోగ్య నిపుణులతో మాట్లాడాలని సూచించారు. ఆత్మహత్య ఆలోచనలు ఉన్న వ్యక్తులను గుర్తించి, వారికి సకాలంలో సహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ పి ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆత్మహత్యల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మానసిక ఆరోగ్యం మరియు ఆత్మహత్యల నివారణపై అవగాహన పొందారు.

# రామనామ సంకీర్తనతో పులకించిన రంగయ్య అప్పారావుపేట





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రంగయ్య అప్పారావుపేట శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో నిర్వహించిన "శ్రీరామ జయరామ జయ జయ రామ" ఏకనామ పారాయణ మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసింది. ముగింపు సందర్భంగా గణపతి పూజ, కలశ స్థాపన అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, పుష్పార్చన, శ్రీరామ అష్టోత్తర సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయ అర్చకులు విష్ణు పాండ్యా వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సాయి బాలాజీ భజన మండలి సభ్యుల రామనామ సంకీర్తనలు భక్తులను అలరించాయి. కీర్తిశేషులు పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి రాధాకృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.5 వేల విరాళం అందించిన వడ్డిల్లి లక్ష్మీకుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పర్యవేక్షకులు పరుచూరి రామకృష్ణ పర్యవేక్షించగా, ఆలయ కమిటీ అధ్యక్షులు లింగం పిచ్చేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు పొట్లూరి నాగమల్లేశ్వరి, కోశాధికారి పరుచూరి సుకన్య తదితరులు సమన్వయం చేశారు.

# 5000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్న బొబ్బ చారిటబుల్ ట్రస్ట్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చందానగర్,దీప్తిశ్రీనగర్ డివిజన్లలో ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్న మట్టి వినాయక విగ్రహాలను శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని నవతారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సలీం, చందర్‌రావు, గౌస్, అంజియాదవ్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపం ప్రారంభం

● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తో కలిసి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

● మైలవరం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే వసంత







**మైలవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజక వర్గం మైలవరం పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో మైలవరంలో రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపా న్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తో కలిసి బుధవారం ప్రారంభించారు.ముందుగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా స్వాగతం పలికారు.శాలువా కప్పి సత్కరించి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.అనంతరం మైలవరం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభం తో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మంత్రి ఆనం, ఎమ్మెల్యే వసంత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండపం నిర్మాణంతో మైలవరం ప్రాంత ప్రజల కు వివాహాలు, శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ద్వారకా తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో రూ.4 కోట్ల అంచనా వ్యయంతో కళ్యాణ మండపాన్ని నిర్మించడం అభినందనీయ మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వంశపారం పర్య ధర్మకర్త మరియు అధ్యక్షులు రాజా సూరానేని వెంకట సుధాకరరావు, దేవాదాయ ధర్మాదా య శాఖ అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆధ్యాత్మికతను పెంపొందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

● మైలవరంలో లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుతో కలిసి ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**మైలవరం,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఆధ్యాత్మికతను మరింత పెంపొందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గ మైలవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కలిసి బుధవారం ప్రారంభించారు.అనంతరం వంశపారంపర్య ధర్మకర్త మరియు అధ్యక్షులు రాజా సూరానేని వెంకట సుధాకరరావు ఆఫీస్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన మైలవరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం సుకృతమన్నారు. స్వామివారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా నని అన్నారు.దేవాదాయ శాఖను నిర్వహించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు.సుదీర్ఘ రాజకీయ, పరిపాలనా అన-ుభవం కలిగిన చంద్రబాబు వంటి నాయకుడి వద్ద పనిచేయడం మహాభాగ్యంగా భావిస్తున్నానన్నారు.పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించాలనే



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సంకల్పంతో ముఖ్యమంత్రి తనకు ఈ బాధ్యత అప్పగించారని మంత్రి తెలిపారు.రాష్ట్రంలోని అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కామన్ వెల్త్ ఫండ్ కీలకమైనదని తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయాల పునర్నిర్మాణానికి వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో సుమారు 700 ఆలయాల పునర్నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి టెండర్లు పిలిచామని వెల్లడించారు.దేవాలయాల్లో ధూప,దీప, నైవేద్యాల కోసం గతంలో ఇస్తున్న రూ.2500 మొత్తాన్ని చంద్రబాబు ప్రభుత్వం రూ.10 వేలకు పెంచిందన్నారు. ఏజెన్సీ,గిరిజన,అటవీ ప్రాంతా ల్లో కూడా ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**నిజం గెలిచింది కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నా:** 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.మూడు సంవత్సరాల క్రితం నంద్యాల పర్యటనలో చంద్రబాబు గారిని దౌర్జన్యంగా నిర్బంధించి అరెస్టు చేశారని, అనంతరం 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని అన్నారు చంద్రబాబే శంకుస్థాపన చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయనను ఉంచి అప్పటి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందని విమర్శించారు.బ్రిటీష్ వారు కూడా ఇంత నీచంగా, క్రూరంగా ప్రవర్తించలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆ క్రూరత్వాన్ని ఎదురించి నిజాయితీగా నిలబడి, ప్రజల మద్దతుతో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని తెలిపారు.చంద్రబాబు నిర్దోషి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని మంత్రి వెల్లడించారు.రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబుకు సంఘీభావంగా 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా 53 దీపాలను ప్రతి ఇల్లు, కార్యాలయంలో వెలిగించి కూటమి నేతలు నిలబడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు.

## ప్రణాళికా బద్ధంగా పనులు పూర్తి చేయాలి

## పట్టణంలో జరుగుతున్న పనులను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి..



**ఏలూరు జిల్లా నూజివీడు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో గత 15 ఏళ్ల నుండి జరగని అభివృద్ధి నేడు ఒక్కొక్కటిగా శరవేగంగా చేస్తూ అభివృద్ధిని చేసి ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతున్న రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి.పట్టణంలో హనుమాన్ జంక్షన్ రోడ్డులో జరుగుతున్న డ్రైనేజి, సి,సి, రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులు ఆకస్మిక తనిఖీ చేసి అధికారులకు దిశా దశ నిర్దేశించారు.ఒక ప్రణాళికా బద్ధంగా పనిచేసి త్వరలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరాలంటే అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. పనుల నాణ్యతతో రాజీ పడకుండా పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో జరిగే పనులన్నీ నాణ్యతలో పారదర్శంగా ఉండాలని అదేదించారు.ఇప్పటికే నగరంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్,రోడ్ల వెడల్పు,డ్రైనేజి పూడిక తీత,ఇండోర్ స్టేడియం ఇలా పలుఅభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సుమారు. రూ.42 లక్షలతో పీ,జీ కళాశాల నుండి ద్వారకా సినీ థియేటర్ సింగ్ హోటల్ వరకూ డ్రైనేజి, బి.టి రోడ్లు శరవేగంగా పనులు జరుతున్నాయి.రానున్న కొన్ని నెలల్లో పట్టణంలో రోడ్లు, డ్రైనేజి, సి. సి, రోడ్లు సెంట్రల్ లైటింగ్ పూర్తిచేసి ప్రజలకు అంకితం చేసి నూజివీడు నగరానికి ఒక కొత్త రూపం తెచ్చి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మంత్రి వర్యుల వెంట అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి మట్టి గణపతి లను పూజించండి

----ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి మట్టి గణపతులను పూజించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కోరారు.మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో ఆర్‌కేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.గత ఐదేళ్లుగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్‌ను ఎంపీ అభినందించారు.మట్టి విగ్రహాలతో చెరువులు,కుంటలు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చని రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి ఇంట్లో, కాలనీ, బస్తీ, అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌తో పాటు బుచ్చిరెడ్డి, మాణిక్‌రావు, మహేష్, అనూష యాదవ్, రాజేష్‌గౌడ్, గణేష్ ముదిరాజ్, రవినాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి.సి.నేత భేరి



**హైదరాబాద్,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ని ఘనంగా సన్మానించి, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మందాడి అనిల్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని యాదవ్ యాదవులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సామాజిక రాజకీయం విద్యా ఉద్యోగ రంగాల్లో పాల వ్యాపారాల్లో ప్రభుత్వాల నుండి పూర్తి సహకారం అందించే విధంగా చూడాలని కోరారు. పార్లమెంట్లో బీసీల కొరకు రిజర్వేషన్ల కొరకు పోరాడి సాధించాలని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. మనస్ఫూర్తిగా మందాడి అనిల్ కుమార్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అదేవిధంగా ప్రజా పాలనలో గణనీయమైన పాలన అందించాలని అన్నారు.

## ఎంపీ కేశినేనిని కలిసిన సీఎల్ వెంకట్రావు...



**గుడ్లవల్లేరు,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. కేశినేనితో ఉమ్మడి జిల్లాలో కూటమి ప్రభుత్వ అభివద్ధి పనులపై డాక్టర్ సీఎల్ ముచ్చటించారు. డాక్టర్ సీఎల్‌తో పాటు బల్లవరపు పాపయ్య ఉన్నారు.

## వచ్చేనెల 11 వ తేదీ నుండి 20వ తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలు



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో వచ్చేనెల 11 వ తేదీ నుండి 20వ తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నామని ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు, బుధవారం మిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా భీమనవారి పేట వద్ద వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో దసరా కార్యక్రమ కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్వీజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వీజ శుద్ధ దశమి వరకు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా అని తెలిపారు, శ్రీ పరాభ నామ సంవత్సర దసరా మహోత్సవాలు వచ్చేనెల దేవస్థానంలో 11 వ తేదీ నుండి 20వ తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలు భీమన వారి పేట లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారికి దసరా నవరాత్రి మహోత్సవములు నిర్వహించను ఉన్నామని తెలిపారు, వచ్చేనెల 11వ తేదీ ఉదయం గణపతి పూజతో ప్రారంభమై కలిశా స్థాపన కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు, దసరా శరన్నవరాత్రులు ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు, 11వ తేదీ తేదీ శ్రీ విజయ దుర్గా దేవిగా భక్తులకు విజయ దుర్గ అమ్మవారు దర్శనమిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు, ప్రతిరోజు ఉదయం ఏడు ముప్పై నిమిషాలకు ప్రథమ పూజ 9 గంటల 30 నిమిషాల నుండి రెండు పర్యాయాలు కుంకుమ పూజ జరుపబడును అని తెలిపారు, 20వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు కుంకుమ పూజ అనంతరం ఉదయం 10 గంటలకు చండీ హోమం, పూర్ణాహుతి, జరుగును అన్నారు, అనంతరం రాత్రి ఏడు గంటలకు సెమీ పూజ (జమ్మి కొట్టుట) జరుగునని ఈ సందర్భంగా వారు తెలిపారు, ప్రతిరోజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించబడునని అన్నారు, ఈ కరపత్రం ఆవిష్కరించిన వారిలో ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, ఆలయ అధ్యక్షులు వెన్నం రజిని కుమార్, మరియు భక్తులు తదితరులు కరపత్రం ఆవిష్కరించిన వారిలో ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

● నీటి సంరక్షణ, స్వచ్ఛత, హరిత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి ● రైతులకు ఎరువుల కొరత లేకుండా పటిష్ట పర్యవేక్షణ ● ప్రజా భద్రతపై రాజీ లేదు.. విస్తృతంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలి

● అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టమైన ఆదేశాలు



**విజయవాడ,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి కార్యాలయం, పీజీఆర్ఎస్.. ఇలా వివిధ మార్గాల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన విచారణ చేపట్టి తప్పనిసరిగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.. జిల్లా స్థాయి అధికారులతో నేరుగా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలధార--జలహారతి 2.0 కింద పనులకు అవసరమైన అనుమతులను వేగంగా పొందడంతో పాటు పనులను పటిష్టంగా పర్యవేక్షించాలని సూచించారు. నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాల పరిస్థితిని పర్యవేక్షించాలని, వాన నీటి సంరక్షణ, రీఛార్జ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది స్వయంగా పాల్గొని పరిశుభ్రత, ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నెట్ జీరోలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో సోలార్ ప్యానెళ్లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ప్లాంటేషన్ పనులను వేగవంతం చేసి, వేప, టేకు వంటి నాణ్యమైన మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో సెకండ్ డోస్ ప్రారంభమైనందున ఆర్డీవోలు, సంబంధిత అధికారులు ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల్లోని స్టాక్‌ను ప్రతి వారం తనిఖీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాల వద్ద ధరలు, ఫిర్యాదుల కోసం కలెక్టర్ కార్యాలయ కాల్ సెంటర్ వివరాలతో ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పెట్రోల్ బంకులు, బహుళ అంతస్తుల భవనాలు, థియేటర్లు, కెమికల్ పరిశ్రమలు, షాపింగ్ ఏరియాలు తదితరాల్లో భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 'వన్ ఫ్యామిలీ--వన్ ఆంత్రప్రెన్యూర్' సర్వే డేటాను మండలాలు, పట్టణ ప్రాంతాల్లో వేగంగా అప్‌డేట్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. కాలుష్య నియంత్రణ మండలి, ఇతర సమన్వయ శాఖల అధికారులతో కలిసి మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం పోస్టర్లను ఆవిష్కరించారు.. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకానికి సిద్ధం చేసిన అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయండి

-అధికారులకు సామాజిక కార్యకర్త మిద్దెల మల్లారెడ్డి వినతి





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** శ్రీరామ్‌నగర్ డివిజన్‌లో అనుమతులకు విరుద్ధంగా భవనం నిర్మించి విక్రయానికి సిద్ధం చేశారని సామాజిక కార్యకర్త మిద్దెల మల్లారెడ్డి ఆరోపించారు.ఈ మేరకు శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.డీఎల్ఎఫ్ ప్రధాన రహదారికి ఆనుకుని ప్లాట్ నం.99/బి పక్కన మూడు అంతస్తులకు అనుమతి తీసుకుని ఏడు అంతస్తుల భవనం నిర్మించారని పేర్కొన్నారు. సెల్లార్‌తో పాటు ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. భవనానికి 'హౌస్ ఫర్ సేల్' బోర్డు ఏర్పాటు చేసి విక్రయానికి సిద్ధం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలోనూ ఫిర్యాదులు అందినా నిర్మాణం కొనసాగించారని ఆరోపించారు.అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసి విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించకుండా చూడాలని, రిజిస్ట్రేషన్ జరగకుండా సంబంధిత కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలని మల్లారెడ్డి కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188